RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 162 | జులై 13 సోమవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 162 | July 13 Monday2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


రేపే టెట్ ఫలితాలు విడుదల

2

## పలు ప్రాంతాల్లో

# భారీ వర్షాలు



**హైదరాబాద్ జనసంఘర్షణ**

భారత వాతావరణ శాఖ తాజాగా విడుదల చేసిన భారీ వర్షాలు రుతుపవనాల అప్‌డేట్ ప్రకారం, దేశంలోని పలు ప్రాంతాల్లో రానున్న రోజుల్లో వాతావరణం మారుతుంది. ముఖ్యంగా జూలై 12న ఈశాన్య మరియు తూర్పు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అస్సాం, మేఘాలయ, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. తూర్పు ఉత్తరప్రదేశ్‌లో కూడా భారీ వర్షాల ప్రభావం కనిపిస్తుంది. రుతుపవనాల కారణంగా గాలిలో తేమ పెరగడంతోపాటు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయి. ఈ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి స్థానికులు జాగ్రత్తగా ఉండాలి. ముంబై తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారడంతో అలలు ఎగిసిపడుతున్నాయి. రైతులు, సామాన్య ప్రజలు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ప్రయాణాలు ప్లాన్ చేసుకోవడం ఉత్తమం. నిరంతరం మారుతున్న వాతావరణ పరిస్థితులపై ఐఎమ్‌డి నిఘా ఉంచింది. భారత వాతావరణ శాఖ తాజాగా విడుదల చేసిన భారీ వర్షాలు రుతుపవనాల అప్‌డేట్ ప్రకారం, దేశంలోని పలు ప్రాంతాల్లో రానున్న రోజుల్లో వాతావరణం మారుతుంది. ముఖ్యంగా జూలై 12న ఈశాన్య మరియు తూర్పు రాష్ట్రాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. అస్సాం, మేఘాలయ, బీహార్, సిక్కిం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## భారత రక్షణ వ్యవస్థలో

# కీలక మార్పులు

### ప్రైవేట్ కంపెనీలకు మిస్సైళ్ల తయారీ అవకాశం



**న్యూఢిల్లీ జనసంఘర్షణ**

భారత రక్షణ వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటివరకు ప్రభుత్వ రంగ సంస్థలకు మాత్రమే పరిమితమైన క్షిపణుల తయారీ ప్రక్రియలోకి ప్రైవేట్ కంపెనీలకు మిస్సైళ్ల తయారీ అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పెరుగుతున్న దేశీయ రక్షణ అవసరాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్లో భారత క్షిపణులకు ఉన్న డిమాండ్ ఈ నిర్ణయానికి ప్రధాన కారణం. ఇండోనేషియా వంటి దేశాలు మన అస్త్ర క్షిపణులపై ఆసక్తి చూపిస్తుండటంతో, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఏర్పడింది. ఈ నిర్ణయం వల్ల భవిష్యత్తులో దేశీయ రక్షణ రంగం మరింత బలోపేతం కానుంది. ప్రైవేట్ సంస్థల భాగస్వామ్యం వల్ల అత్యాధునిక సాంకేతికత అందుబాటులోకి రావడమే కాకుండా, ఎగుమతులు కూడా భారీగా పెరిగే అవకాశం ఉంది. అస్త్ర క్షిపణుల తయారీలో ప్రైవేట్ సంస్థల పోటీ ప్రభుత్వ సంస్థ భారత్ డైనమిక్స్ లిమిటెడ్‌పై భారం తగ్గించేందుకు ఈ కొత్త సంస్కరణ ఉపయోగపడనుంది. తాజాగా గాలిలో నుంచి గాలిలోకి ప్రయోగించే అస్త్ర 2 మార్క్ క్షిపణుల ఉత్పత్తి కోసం ప్రైవేట్ సంస్థలను కేంద్రం ఆహ్వానిస్తోంది. ఈ పోటీలో ఇప్పటికే రక్షణ రంగంలో ఉన్న టాటా గ్రూప్, అదానీ డిఫెన్స్, మహీంద్రా, భారత్ ఫోర్జ్, ఐకామ్ వంటి దిగ్గజ సంస్థలు ముందు వరుసలో ఉన్నాయి. అస్త్ర 2 క్షిపణుల తయారీతో

➢ మిగతా 2వ పేజిలో..

# పశ్చిమాసియా అత్యంత ప్రమాదకర స్థాయికి ఉద్రిక్తతలు

### అమెరికా ప్రధాన స్థావరాలపై వైమానిక దాడులు



**టెహ్రాన్ జనసంఘర్షణ**

మధ్యప్రాచ్యంలో (పశ్చిమాసియా) ఉద్రిక్తతలు మరోసారి అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయి. తమ దేశ దక్షిణ తీర ప్రాంతాలపై అమెరికా సైనిక దళాలు వైమానిక దాడులకు తెగబడ్డాయని ఆరోపిస్తూ ఇరాన్ సంచలన నిర్ణయం తీసుకుంది. యుఎస్ చర్యకు ప్రతీకారంగా జోర్డాన్, ఖతార్, ఒమన్ దేశాల్లోని అమెరికా ప్రధాన సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఆదివారం ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ భీకర దాడులు జరిపింది. వీటితో పాటు అంతర్జాతీయ వాణిజ్యానికి అత్యంత కీలకమైన 'హర్మూజ్ జలసంధి'ని తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు పూర్తిగా మూసివేస్తున్నట్లు ఇరాన్ సంచలన ప్రకటన చేసింది. మూడు దశల్లో ఇరాన్ ప్రతీకార దాడులు: అమెరికా ఎయిర్‌బేస్‌లు ధ్వంసం తమ అధికారిక మీడియా సంస్థ 'సెపాహ్ న్యూస్' ద్వారా ఐఆర్జీసీ

➢ మిగతా 2వ పేజిలో..

# కార్మికుల సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు

**హైదరాబాద్ / విశాఖపట్నం జనసంఘర్షణ**

దేశంలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. దేశవ్యాప్తంగా సుమారు 53 లక్షల మంది ఈఎస్ఐ లబ్ధిదారులకు నేరుగా ప్రయోజనం చేకూర్చేలా రూ. 668 కోట్ల భారీ వ్యయంతో నిర్మించిన ఏడు ప్రతిష్ఠాత్మక ఆరోగ్య సంరక్షణ ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వం జూలై 14న ప్రారంభించనుంది. కేంద్ర కార్మిక, ఉపాధి, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవియా తెలంగాణలోని సనత్‌నగర్ ఈఎస్ఐసీ (జూ×జ) ఆసుపత్రి వేదికగా ఈ మెగా ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. సనత్‌నగర్‌లో నూతనంగా నిర్మించిన అత్యాధునిక ఓపీడీ బ్లాక్‌ను మంత్రి ప్రత్యక్షంగా ప్రారంభించనుండగా, మిగిలిన ఆరు రాష్ట్రాల ప్రాజెక్టులను వర్చువల్ విధానంలో జాతికి అంకితం చేయనున్నారు.

➢ మిగతా 2వ పేజిలో..




# భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శన

**మాడ్రిడ్ జనసంఘర్షణ**

మాడ్రిడ్ వేదికగా జరిగిన ఆర్చరీ ప్రపంచకప్ స్టేజ్-4లో భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శన చేసింది. మహిళల కాంపౌండ్ టీమ్ విభాగంలో రజత పతకం సాధించిన భారత త్రయానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. జట్టులో కీలక సభ్యులైన జ్యోతి సురేఖ వెన్నం, పృథికా ప్రదీప్, చికిత తానిపర్తిలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

### 'ఎపెక్స్ 2036' ద్వారా మరిన్ని క్రీడా రత్నాలను తీర్చిదిద్దుతాం: సీఎం చంద్రబాబు

ఈ విజయానికి సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబు సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఆంధ్రప్రదేశ్ గడ్డపై పుట్టిన జ్యోతి సురేఖ వెన్నం అంతర్జాతీయ క్రీడా వేదికలపై నిలకడగా రాణిస్తూ మన దేశ

➢ మిగతా 2వ పేజిలో..

## పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు

**మొదటిపేజీ తరువాయి..** తూర్పు ఉత్తరప్రదేశ్‌లో కూడా భారీ వర్షాల ప్రభావం కనిపిస్తుంది. రుతుపవనాల కారణంగా గాలిలో తేమ పెరగడంతోపాటు ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పడతాయి. ఈ వర్షాల వల్ల లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యే ప్రమాదం ఉంది కాబట్టి స్థానికులు జాగ్రత్తగా ఉండాలి. ముంబై తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా మారడంతో అలలు ఎగిసిపడుతున్నాయి. రైతులు, సామాన్య ప్రజలు వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ ప్రయాణాలు ప్లాన్ చేసుకోవడం ఉత్తమం. నిరంతరం మారుతున్న వాతావరణ పరిస్థితులపై ఐఎమ్‌డి నిఘా ఉంచింది. వాతావరణ శాఖ సూచనల మేరకు జమ్మూ కాశ్మీర్, ఉత్తరాఖండ్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడతాయి. గాలి వేగం గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వరకు ఉండే ఛాన్స్ ఉంది. పంజాబ్, హర్యానా, చండీగఢ్ ఉత్తర ప్రాంతాల్లో బలమైన గాలులు వీస్తాయని హెచ్చరించారు. అండమాన్ నికోబార్ దీవులు, తూర్పు మధ్యప్రదేశ్, జార్ఖండ్ రాష్ట్రాల్లో గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయి. ఒడిశా, గంగానది పరివాహక పశ్చిమ బెంగాల్ లో కూడా గాలి వేగం పెరుగుతుంది. ఈదురు గాలుల సమయంలో బయట తిరగడం ప్రమాదకరం. ముఖ్యంగా పాత భవనాలు, చెట్ల కింద ఉండటం మంచిది కాదు. విద్యుత్ లైన్లు తెగిపడే అవకాశం ఉన్నందున విద్యుత్ శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి. మెరుపులు పడే సమయంలో సురక్షిత ప్రాంతాల్లో ఆశ్రయం పొందడం ప్రాణాలకు రక్షణ ఇస్తుంది. వాతావరణ హెచ్చరికలను ఎప్పటికప్పుడు ఫాలో అవ్వడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు దేశంలో ఒకవైపు వర్షాలు కురుస్తుంటే, మరోవైపు తీరప్రాంత ఆంధ్రప్రదేశ్‌లో వడగాలులు వీస్తాయని ఐఎమ్‌డి అంచనా వేసింది. ఇది వాతావరణంలో కనిపిస్తున్న వింత మార్పులకు నిదర్శనం. అరేబియా సముద్రం మీద గంటకు 55 నుంచి 65 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. గుజరాత్ తీరం, ఒమన్ తీరం, సోమాలియా తీర ప్రాంతాల్లో సముద్రం అశాంతంగా ఉంది. జాలర్లు సముద్రంలోకి వెళ్లవద్దని అధికారులు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. భారీ వర్షాలు పడే చోట ప్రయాణాలను వాయిదా వేసుకోవడం అత్యంత అవసరం. ప్రభుత్వ సహాయక బృందాలు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తున్నాయి. నివాసితులు అధికారిక బులెటిన్‌లను నమ్మి సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు. అత్యవసర సమయంలో స్థానిక అధికారులను సంప్రదించి సహాయం పొందవచ్చు. వర్షాకాలంలో అప్రమత్తతతో ఉంటేనే ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించుకునే అవకాశం ఉంటుంది.

## రేపే టెట్ ఫలితాలు

**హైదరాబాద్**

తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష 2026) రాసిన లక్షలాది మంది అభ్యర్థుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడనుంది. జూన్ నెలలో జరిగిన టెట్ పరీక్షల ఫలితాలను జూలై 13, 2026 (సోమవారం) మధ్యాహ్నం 2:30 గంటలకు విద్యాశాఖ అధికారికంగా విడుదల చేయనుంది. హైదరాబాద్‌లోని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ కార్యాలయంలో ఈ ఫలితాల విడుదల కార్యక్రమం అధికారికంగా జరగనుంది. రికార్డు సమయంలో టెట్ ఫలితాలు.. ఉపాధ్యాయ ఉద్యోగాలకు కీలకం

రాష్ట్రవ్యాప్తంగా జూన్ 16 నుంచి జూన్ 22 వరకు కఠినమైన నిబంధనలు, పారదర్శకత నడుమ టెట్ పరీక్షలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ పరీక్షలకు దాదాపు 1.15 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షలు ముగిసిన కొద్ది రోజుల్లోనే విద్యాశాఖ యుద్ధప్రాతిపదికన అన్ని ప్రక్రియలను పూర్తి చేసి, రికార్డు సమయంలో ఫలితాలను సిద్ధం చేయడం విశేషం. రాబోయే రోజుల్లో తెలంగాణలో మెగా డీఎస్సీ లేదా భారీ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టే అవకాశం ఉండటంతో, ఈ టెట్ స్కోర్ అభ్యర్థుల భవిష్యత్తుకు అత్యంత కీలకం కానుంది.

ఫలితాలు ఇలా చెక్ చేసుకోండ ఫలితాలు విడుదలైన వెంటనే అభ్యర్థులు తమ హాల్ టికెట్ నంబర్ సహాయంతో అధికారిక వెబ్‌సైట్‌లో పేపర్-1, పేపర్-2 మార్కుల వివరాలను చూసుకోవచ్చు. రిజల్ట్స్ డౌన్‌లోడ్ చేసుకునే విధానం ఇక్కడ చూడండి:

1: మొదట తెలంగాణ టెట్ అధికారిక వెబ్‌సైట్ ఓపెన్ చేయండి.
2: హోంపేజీలో అందుబాటులో ఉండే అనే లింక్‌పై క్లిక్ చేయండి.
3: మీ హాల్ టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు

## భారత రక్షణ వ్యవస్థలో కీలక మార్పులు

**మొదటిపేజీ తరువాయి..** మొదలుపెట్టి, దశలవారీగా ప్రళయ్ వంటి శక్తివంతమైన క్షిపణుల ఉత్పత్తిని కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించే దిశగా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రక్షణ రంగ నిపుణులు ఈ మార్పును చారిత్రాత్మక నిర్ణయంగా భావిస్తున్నారు, ఇది స్వదేశీ రక్షణ ఉత్పత్తుల తయారీని వేగవంతం చేస్తుంది. ప్రస్తుతం గల్ఫ్ దేశాలతో పాటు పలు ఆసియా దేశాలు భారత క్షిపణులను కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నాయి. రక్షణ రంగంలో ఆత్మనిర్భరత సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్న కేంద్రం, ఈ ప్రైవేటైజేషన్ ద్వారా ప్రపంచ దేశాలకు క్షిపణులను సరఫరా చేసే కేంద్రంగా భారత్‌ను తీర్చిదిద్దుతోంది. త్వరలోనే రక్షణ శాఖ అధికారికంగా ప్రైవేట్ సంస్థలకు ఆహ్వానం పలకనుంది. క్షిపణుల తయారీకి ప్రైవేట్ కంపెనీలకు మిస్సైళ్ల తయారీ అనుమతి ఇవ్వడం ద్వారా ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా, దేశం రక్షణ రంగ ఎగుమతుల్లో అగ్రస్థానానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ పరిణామాలు రక్షణ రంగంలో ప్రైవేట్ సంస్థల పాత్రను మరింత కీలకం చేయనున్నాయి.

## భారత మహిళల జట్టు అద్భుత ప్రదర్శన

**మొదటిపేజీ తరువాయి..** కీర్తిని పెంచడం ఎంతో గర్వకారణం. ఆమె మన రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. రాబోయే రోజుల్లో 'ఎపెక్స్ 2036' ప్రణాళిక ద్వారా జ్యోతి సురేఖ లాంటి మరెందరో అంతర్జాతీయ ఛాంపియన్లను ఆంధ్రప్రదేశ్ నుండి తయారు చేస్తాం. భారత జట్టు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని ఆకాంక్షించారు. రాష్ట్ర క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సైతం మహిళా ఆర్చరీ జట్టును కొనియాడారు. సెమీఫైనల్‌లో బలమైన దక్షిణ కొరియా జట్టును మట్టికరిపించి ఫైనల్‌కు దూసుకెళ్లడం సామాన్యమైన విషయం కాదని, ఈ రజత పతక సాధన భారత ఆర్చరీ రంగానికి కొత్త ఊపునిస్తుందని పేర్కొన్నారు.

లార్డ్స్ ఆనర్స్ బోర్డుపై క్రాంతి గౌడ్.. సీఎం రేవంత్ రెడ్డి ప్రశంసలు మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి భారత మహిళా క్రికెటర్ క్రాంతి గౌడ్‌ను అభినందించారు. ఇంగ్లండ్‌తో జరిగిన ప్రతిష్ఠాత్మక టెస్ట్ మ్యాచ్‌లో ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం ద్వారా లార్డ్స్ క్రికెట్ గ్రౌండ్ ఆనర్స్ బోర్డ్‌లో చోటు సంపాదించిన మొట్టమొదటి మహిళా క్రికెటర్‌గా క్రాంతి గౌడ్ అరుదైన రికార్డు సృష్టించారు. ఈ చారిత్రాత్మక ఘనతతో ఆమె భారతదేశం గర్వపడేలా చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ట్విట్టర్ (ఎక్స్) వేదికగా ప్రశంసలు కురిపించారు.

## పశ్చిమాసియా అత్యంత ప్రమాదకర స్థాయికి ఉద్రిక్తతలు

**మొదటిపేజీ తరువాయి..** ఈ దాడుల వివరాలను పంచుకుంది. తమ దేశ దక్షిణ ప్రాంతంలోని మిలిటరీ బేస్‌లు, కమ్యూనికేషన్ టవర్లపై అమెరికా జరిపిన దాడులకు బదులుగా తాము మూడు దశల్లో వ్యూహాత్మక దాడులు నిర్వహించామని వెల్లడించింది. మొదటి దశ (జోర్డాన్): జోర్డాన్ పరిధిలోని అమెరికాకు చెందిన 'ప్రిన్స్ హసన్ ఎయిర్‌బేస్'పై విరుచుకుపడి, అక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్ మరియు ఎంక్యూ-9 రీపర్ డ్రోన్ హ్యాంగర్లను నాశనం చేశామని తెలిపింది. రెండో దశ (ఖతార్): ఖతార్ దేశంలోని 'అల్ ఉదెయిద్ ఎయిర్‌బేస్'ను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపి, కమాండ్ సెంటర్‌తో పాటు ఫైటర్ జెట్ విమానాల నిర్వహణ కేంద్రాలను తుడిచిపెట్టామని పేర్కొంది.మూడో దశ (ఒమన్): ఒమన్ తీరంలోని దుక్మ్ పోర్టులో గల అమెరికా లాజిస్టికల్ సరఫరా కేంద్రాలపై భారీ ఎత్తున దాడులు చేసినట్లు ప్రకటించింది.

కమికాజే డ్రోన్లతో విరుచుకుపడ్డ ఇరాన్ ఆర్మీ

ఇవే కాకుండా కువైట్, బహ్రెయిన్‌లలోని అమెరికా మిలిటరీ కేంద్రాలపై ఇరాన్ సైన్యం 'కమికాజే డ్రోన్ల' (ఆత్మాహుతి డ్రోన్లు) సహాయంతో దాడులు జరిపి, అక్కడి రాడార్ వ్యవస్థలను, ఆయుధ డిపోలను ధ్వంసం చేసింది. ఒకవేళ అమెరికా గనుక మళ్లీ ఎదురుదాడులకు ప్రయత్నిస్తే పరిణామాలు మరింత తీవ్రంగా ఉంటాయని ఐఆర్జీసీ గట్టి హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా తన దూకుడును తగ్గించే వరకు హార్మూజ్ జలసంధి గుండా ఏ ఒక్క వాణిజ్య నౌకను కూడా వెళ్లనిచ్చేది లేదని ఇరాన్ స్పష్టం చేసింది.

## కార్మికుల సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణ దిశగా కేంద్ర ప్రభుత్వం మరో కీలక అడుగు

**మొదటిపేజీ తరువాయి..** ఈ సందర్భంగా సనత్‌నగర్ ఓపీడీ బ్లాక్ నిర్మాణంలో చెమటోడ్చిన నిర్మాణ కార్మికులను కేంద్రమంత్రి ప్రత్యేకంగా సత్కరించి, లబ్ధిదారులకు నగదు ప్రయోజనాలను పంపిణీ చేయనున్నారు. తెలంగాణ: సనత్‌నగర్ జు×జ మెడికల్ కాలేజ్ �డ హాస్పిటల్ (రూ. 211.13 కోట్లు) హైదరాబాద్‌లోని సనత్‌నగర్ ఈఎస్ఐసీ ఆసుపత్రి ప్రాంగణంలో రూ. 211.13 కోట్ల వ్యయంతో, 43,611.04 చదరపు మీటర్ల భారీ విస్తీర్ణంలో అత్యాధునిక ఓపీడీ కాంప్లెక్స్ సిద్ధమైంది కవర్ అయ్యే జిల్లాలు: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని 12,30,183 మంది బీమాదారులకు ఇది హబ్ కానుంది. కవర్ అయ్యే జిల్లాలు: హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలోని 12,30,183 మంది బీమాదారులకు ఇది హబ్ కానుంది. సౌకర్యాలు: జనరల్ మెడిసిన్, ఈఎన్‌టీ, డెంటిస్ట్రీ, గైనకాలజీ, ఆప్తాల్మాలజీ, ఆర్థోపెడిక్స్, పీడియాట్రిక్స్, ఆయుష్ సహా పలు విభాగాల ఓపీడీలు ఉన్నాయి. వీటితో పాటు 180 సాధారణ పడకలు, 25 ఐసీయూ (×జఖ) బెడ్స్, 20 నియోనాటల్ ఐసీయూ బెడ్స్, రిహాబిలిటేషన్, క్లినికల్ లెక్చర్ థియేటర్లు ఏర్పాటయ్యాయి.

తెలంగాణ వ్యాప్తంగా: ప్రస్తుతం రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 19.15 లక్షల మంది బీమాదారులతో కలిపి మొత్తం 74.32 లక్షల మంది లబ్ధిదారులకు సామాజిక భద్రత అందుతోంది.

2. ఆంధ్రప్రదేశ్: రాజమహేంద్రవరం ఆసుపత్రి

ఏపీలోని రాజమహేంద్రవరం పరిసర ప్రాంతాల్లోని 1,31,190 మంది బీమాదారులకు, దాదాపు 2,52,717 మంది లబ్ధిదారులకు ఈ ఆసుపత్రి అత్యాధునిక సేవలను అందించనుంది. భారీ సంఖ్యలో వచ్చే రోగుల రద్దీని తట్టుకునేందుకు వీలుగా ఇక్కడ 26 ప్రత్యేక ఔట్‌పేషెంట్ గదులు, 3 అత్యాధునిక మాడ్యులర్ ఆపరేషన్ థియేటర్లను నిర్మించారు.

3. అస్సాం: బెల్టోలా ఆసుపత్రి (200 పడకలు)

ఈశాన్య భారత రవాణా, వైద్య రంగంలో ఇదొక మైలురాయి. అస్సాం, మేఘాలయ పరిధిలోని 47 జిల్లాలతో పాటు త్రిపుర, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, అరుణాచల్ ప్రదేశ్‌లోని 41 జిల్లాల పరిధిని ఇది కవర్ చేస్తుంది. ఈ ఆధునీకరించిన 200 పడకల ఆసుపత్రి ద్వారా 3.42 లక్షల మంది బీమాదారులకు, దాదాపు 13.27 లక్షల మంది లబ్ధిదారులకు లబ్ధి చేకూరుతుంది. 4. తమిళనాడు: శ్రీపెరుంబుదూర్ ఆసుపత్రి (100 పడకలు)

భారతదేశపు ప్రధాన ఎలక్ట్రానిక్స్, తయారీ రంగ హబ్‌గా మారిన శ్రీపెరుంబుదూర్ పారిశ్రామిక ప్రాంత కార్మికుల కోసం ఈ 100 పడకల ఆసుపత్రిని నిర్మించారు. అత్యవసర విభాగాలు (జుఎవతీస్త్రవఅషెఎ), లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూ, ఎక్స్-రే ల్యాబ్‌లతో కూడిన ఈ ఆసుపత్రి వల్ల కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల పరిధిలోని 5.5 లక్షల మంది కార్మికులకు మేలు జరుగుతుంది.

5. గుజరాత్: సురేంద్రనగర్ జు× డిస్పెన్సరీ డ బ్రాంచ్ ఆఫీస్

సురేంద్రనగర్ జిల్లాలోని 9,192 మంది బీమా ఉద్యోగులు, వారిపై ఆధారపడిన 35,000 మంది లబ్ధిదారుల కోసం ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సేవలు, వైద్య సంప్రదింపులు, మందుల పంపిణీ మరియు ఈఎస్ఐసీ సామాజిక భద్రతా సేవలను ఒకే గొడుగు కిందికి తెస్తూ ఈ సమీకృత కేంద్రాన్ని నిర్మించారు.

రాజస్థాన్: కోటా, భవానీ మండి కేంద్రాలు

కోటా (ఉద్యోగ్ నగర్): పారిశ్రామిక ప్రాంత కార్మికుల కోసం నిర్మించిన ఈ డిస్పెన్సరీ, 1,500 మందికి పైగా యజమానుల పరిధిలోని 75,000 మంది బీమాదారులకు, వారిపై ఆధారపడిన 2.91 లక్షల మంది కుటుంబ సభ్యులకు వైద్య సేవలు అందిస్తుంది.

భవానీ మండి: రాజస్థాన్‌లోని ప్రముఖ టెక్స్‌టైల్ హబ్‌లోని కార్మికుల కోసం ఏర్పాటైన ఈ డిస్పెన్సరీ ద్వారా 27,715 మంది బీమా వ్యక్తులు, వారిపై ఆధారపడిన 1.07 లక్షల మందికి పైగా లబ్ధి పొందనున్నారు.

# సమాజంలో జర్నలిస్టుల పాత్ర ఎంతో ముఖ్యం..

- ఏసీపీ వెంకటేశ్వర రెడ్డి




**ఆర్మూర్/ జూలై 12/(జన సంఘర్షణ)**
జర్నలిస్టులకు తోడ్పాటు అందించిన అయ్యప్ప ఫౌండేషన్ రియల్లీ గ్రేట్ అనడంతో పాటు.. ప్రజలకు మేలు చేసే సమస్యలను జర్నలిస్టులు వెలికి తీస్తూ సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలని జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి చెప్పారు.
ఆర్మూర్ : జర్నలిస్టులకు తోడ్పాటు అందించిన అయ్యప్ప ఫౌండేషన్ రియల్లీ గ్రేట్ అనడంతో పాటు.. ప్రజలకు మేలు చేసే సమస్యలను జర్నలిస్టులు వెలికి తీస్తూ సమాజంలో మార్పు కోసం ప్రయత్నించాలని జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి చెప్పారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో శనివారం నవనాథపురం ప్రెస్ క్లబ్ లోని జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రమాద భీమా పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నవనాథపురం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సుంకరి గంగా మోహన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్మూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి సరళ రాణి హాజరై మాట్లాడారు. ప్రజల కోసం నిరంతరం పనిచేసే జర్నలిస్టులకు అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ ప్రమాద అభినందనీయమన్నారు. బీమా చేయించడం వార్తా సేకరణ కోసం వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా ఎంతో అవసరం అన్నారు. అదే కాకుండా జర్నలిస్టులు ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలను కాపాడు కోగలుగు తామన్నారు. వృత్తితో పాటు ఆరోగ్యం సైతం ముఖ్యమని వివరించారు. రోడ్డు భద్రతా నియమాలు జర్నలిస్టులు స్వయంగా పాటిస్తూ.. సమాజంలోని ప్రజలు పాటించేలా జర్నలిస్టులు అవగాహన కల్పించాలన్నారు. ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో జర్నలిస్టుల పాత్ర ముఖ్యమైందన్నారు. 24 గంటలు వార్తా సేకరణకు వెళ్లే జర్నలిస్టులకు ప్రమాద బీమా చేయించడం అభినందనీయమన్నారు. జర్నలిస్టులు సమాజంలో నున్న చెడును వెలికి తీసి నివారణకు కృషి చేయాలన్నారు. సమాజంలో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని అన్నారు. జర్నలిస్టు వృత్తితో కుటుంబాల పోషణ సాధ్యం కాకుండా సమాజంలో మార్పు కోసం జర్నలిస్టులుగా మీరు విధులు నిర్వహించడం అభినందనీయమన్నారు. అయ్యప్ప ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ మాట్లాడుతూ ఫౌండేషన్ ద్వారా పేదలకు చేతనైనంత సహాయం చేస్తున్నానని చెప్పారు జర్నలిస్టులు అడగగానే ప్రమాద బీమా చేయించినట్లు వివరించారు. రాబోయే రోజుల్లో ఫౌండేషన్ ద్వారా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తామన్నారు. జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అయ్యప్ప ఫౌండేషన్ ద్వారా మద్దతుగా ఉంటానన్నారు. అనంతరం నవనాథపురం జర్నలిస్టులకు ప్రమాద బీమా పత్రాలను న్యాయమూర్తి సరళారాణి, ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, ఫౌండేషన్ చైర్మన్ అయ్యప్ప శ్రీనివాస్ పంపిణీ చేశారు. నవనాథ పురం కార్యవర్గానికి ఫౌండేషన్ ద్వారా మెమొంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సాత్ పుతే శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు షికారి శ్రీనివాస్, కార్యదర్శి మ్యాకల దినేష్, కోశాధికారి తొగర్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి అర్గుల్ అజీమ్, సలహాదారులు మంచిర్యాల నరేందర్, బారడ్ గణేష్, సభ్యులు గోజురు మహిపాల్, తమ్మె వినోద్, ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చేపూర్ గణేష్, జర్నలిస్టులు విన్సెంట్, శ్రావణ్, ఇట్టేడి మోహన్ రెడ్డి, గణేష్ గౌడ్, గటడి అశోక్, చరణ్ గౌడ్, సామ సురేష్, వెంకటేశ్వర్ గుప్తా, మహేష్, లిక్కి శ్రావణ్, మోహన్ బాబు, గటడి అరుణ్, ఘటడి రాజ్ కుమార్,రాంపూర్ శ్రావణ్, చిరంజీవి, పోహార్ కిరణ్, నితీష్, విట్టల్, సంజీవ్, హనీఫ్ ఫౌండేషన్ సభ్యులు ఒడ్డెన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో నిబద్ధతతో సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి

- ఉద్యోగ జీవితానికి వీడ్కోలు.
- పదవీ విరమణ అభినందన సభ.
- పాల్గొని సన్మానించిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 12 (జన సంఘర్షణ)**
మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి. శ్రీనివాస్‌రెడ్డి ఆర్టీసీలో ఇన్‌చార్జి అకౌంట్స్ ఆఫీసర్‌గా సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై శ్రీనివాస్‌రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల ప్రశంసలు పొందడం గొప్ప విషయమన్నారగు. ఆర్టీసీలో సుదీర్ఘకాలం సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి సేవలు సంస్థకు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా కార్యక్రమాలకు కొత్త ఆరంభమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం,



పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సోములు వెంకటేశం సెట్, మదన్ మోహన్ రావు,గంజి ప్రభాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ఏర్పాట్లు పూర్తి

- ఈనెల 13రేపు జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం ( ఎన్.డి.డి).
- జిల్లాలో 1-19 సంవత్సరాల.1,81,425 మంది పిల్లలు గుర్తింపు.
- 2,36,400 ( రెండు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల ) అల్బెండజోల్ మాత్రలు సిద్ధం.
- 1 -19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ టాబ్లెట్లు వేయించడం.
- చేతుల శుభ్రత వల్ల అనేక వ్యాధులను నివారించవచ్చు.
- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12 (జన సంఘర్షణ)**
ఈనెల 13 తారీకున నిర్వహించే జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లాలో ఈ కార్యక్రమా నిర్వహణపై జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూలై 13 జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం ( నేషనల్ డీ - వార్మింగ్ డే) సంధర్భంగా 1-19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. ఇప్పటికే ఈ కార్యక్రమానికి సంభందించిన ట్రైనింగ్ లను పి.హెచ్.సి.లలో పూర్తి చేశామని , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు , కళాశాలలలో ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అవగాహన కల్పిస్తున్నారని, జిల్లాలో1-19 సంవత్సరాల పిల్లలు 181425 ( లక్షా ఎనభై ఒకవేయి నాలుగు వందల ఇరవై ఐదు ) వుండగా 236400 ( రెండు లక్షల ముప్పై ఆరువేల నాలుగు వందల ) అల్బెండజోల్ మాత్రలు సిద్ధంగా ఉంచామని , అన్నీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరిపడ మాత్రలను పంపించామని, ఉదయం స్కూల్ లో ప్రార్థన చేసిన తర్వాత పిల్లలకు చేతుల పరిశుభ్రత, అల్బెండజోల్ మాత్రల గురించి తెలియజేయాలన్నారు. ఈనెల 13వ తేదీన మాత్రలు వేసుకోని పిల్లలకు తేది: 20.07.2026 నాడు మాపప్ కార్యక్రమం. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు , ఆశ కార్యకర్తలు పాఠశాలల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.అల్బెండజోల్ మాత్ర - కడుపులో పెరిగే నులిపురుగులను నిర్మూలిస్తుంది. పిల్లలలో మంచి ఎదుగుదలతో పాటు చురుగ్గా, మానసిక శారీరక ఆరోగ్యంగా వుంటారు .అల్బెండజోల్ వల్ల పిల్లలకు ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు . నిపుణులైన పిల్లల వైద్యుల సేవలు . అందుబాటులో ఉంచుతున్నామన్నారు. గోర్లు శుభ్రంగాను, చిన్నవిగా వుండాలని,శుభ్రమైన నీటినే త్రాగాలని,తినే పదార్థాలపై మూతలు పెట్టాలని, పండ్లు పాదరక్షలు ధరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కడుపులో నులి పురుగులు వుంటే పిల్లల్లో పోషకాహార లోపం, రక్తహీనత, అలసట, శారీరక మానసిక అభివృద్ధి సరిగ్గా ఉండకపోవడం, ఆకలి లేకపోవడం, కడుపు నొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, బలహీనత, బరువు తగ్గడం మొదలైన అనేక సమస్యలు వుంటాయని, నులిపురుగుల నిర్మూలన ( అల్బెండజోల్ మాత్ర ) వల్ల చదువులు, ఆట పాటల్లో చురుగ్గా వుండడ , మెరుగైన రక్తహీనత, మెరుగైన పోషకాహార స్థితి, పాఠశాలలో మెరుగైన హాజరు ( డ్రాప్ అవుట్ లేకపోవడం) మొదలైన అనేక ప్రయోజనాలు వున్నందున ప్రభుత్వ ,ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, వొకేషనల్ కళాశాలలు, రిహాబిలిటేషన్ సెంటర్లు, రెస్క్యూ హోమ్స్, లేబర్, మైగ్రెంట్, స్ట్రీట్ చిల్డ్రన్ హోమ్స్ ,చైల్డ్ కేర్ హోమ్స్, అనాధ ఆశ్రమాలు, అంగన్వాడి సెంటర్లు అన్నీ చోట్ల వుండే పిల్లల కోసం ఆక్షన్ ప్లాన్ సిద్ధం చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ,మీ పిల్లలను నులిపురుగుల ( సాయిల్ ట్రాన్స్మిటెడ్ హెల్మంతీస్ ) నుండి రక్షించాలని, 13 తేది నాడు అల్బెండజోల్ మాత్రలు వేసుకోని



కూరగాయలను శుభ్రమైన నీటితో కడగాలని, భోజనం చేసేముందు, మరుగుదొడ్డిని ఉపయోగించిన తరువాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, బహిరంగ మల విసర్జన చేయరాదన్నారు. మరుగుదొడ్డిని ఉపయోగించాలని, పిల్లల కోసం 20 వ తేది నాడు మాపప్ కార్యక్రమం నిర్వహిస్తామని, జిల్లా అధికారులు , మీడియా , ప్రభుత్వ , ప్రైవేట్ విద్యా సంస్థలు, తలిదండ్రులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కలెక్టర్ అన్నారు.

# ఆదివాసీ జేఏసీ చైర్మన్‌గా వాసం

- ముసలయ్య ఏకగ్రీవ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై 12(జనసంఘర్షణ):**





చర్ల మండలం రైతు వేదికలో ఆదివాసీ సంఘాల, ఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాల సమావేశం లో చర్ల మండలంలో ఉన్న పాత ఆదివాసీ జేఏసీ కమిటీని రద్దు చేస్తూ నూతన కమిటీ ఎన్నుకున్నారు. ఆదివాసీ జేఏసీ చైర్మన్‌గా వాసం ముసలయ్యని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వాసం. ముసలయ్య మాట్లాడుతూ.. ఆగస్టు 09 న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున కోమరం బీమ్ విగ్రహ ఆవిష్కరణకు కృషి చేస్తామని, అలాగే భారత రాజ్యాంగంలో 5వ షెడ్యూల్ ఉన్న చట్టాలను, ఎల్‌టీఆర్ చట్టం,1/59,1/70,1996 పేసా, చట్టాన్ని పూర్తి స్థాయిలో అధికారులు అమలు చేయాలనీ అలాగే రానున్న రోజుల్లో ఉద్యమలను ఉధృతం చేస్తామని. ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమం చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ ఇర్ప శ్రీనివాసరావు, ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ సోయం రాజారావు.కాంగ్రెస్ పార్టీ జిల్ల జనరల్ సెక్రటరీ సోడి చలపతి.ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ తాటి రామకృష్ణ, ఆదివాసీ జేఏసీ వైస్ చైర్మన్ పున్నం రామకృష్ణ.ఆర్గనైజేషన్ సెక్రటరీ ఇర్ప రాజు దోర, కార్యవర్గ సభ్యులు కారం నరేష్ తుడుందెబ్బ జిల్ల వర్కింగ్ ప్రెసిడెంట్ పూనెం. వరప్రసాద్ చర్ల మండల ఆదివాసీ మహిళ శక్తి ఇర్ప అపర్ణ, బంధ స్వరూప, బీరబోయిన రాణి, పిట్ట రాధ, మాజీ సర్పంచ్ కారం కన్నారావు,మండల యువ నాయకులు శ్యామల తరుణ్, పూనెం రవికిరణ్,కలం శ్రీనివాస్, కోరం బిక్షపతి, దబ్బ అనిల్, సోడి రవీంద్ర, తుర్రం ఆదినారాయణ, తాటి శ్రీనివాస్, పాయం రామకృష్ణ, కల్లూరి నరేష్, ఇర్ప అరుణ్ తేజ్ నాయకపోడు సంఘం మండల అధ్యక్షులు వంటకాల మహేష్, మండల కార్యదర్శి నీలం వెంకటరమణ, తాటి శ్రీను, కోరం, సూర్యనారాయణ, మడకం రాజేశేఖర్, ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు కంగాల అభిరామ్,ఇర్ప అంజిబాబు, ఉద్యోగ సంఘం బాద్యులు కారం సురేష్, శ్యామల లక్షణ రావు తుడుందెబ్బ మాజీ మండల అధ్యక్షులు పాయం శ్రీనివాస్ రావు, ఆదివాసీ సీనియర్ నాయకులు నూప నగేష్, ఆదివాసీ రిపోర్టర్ కణితి బానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ సాగర్ చెరువు కట్ట వద్ద రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి

**ఎడపల్లి,/జూలై 12/(జన సంఘర్షణ (**



ఎడపల్లి మండలం జానకంపేట గ్రామ శివారు ప్రాంతంలోని అశోక్ సాగర్ చెరువు కట్ట సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. జానకంపేట గ్రామానికి చెందిన మహిళ ప్రయాణిస్తున్న బైక్ను వెనుక నుంచి లారీ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి, వివరాలు సేకరించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతురాలి పూర్తి వివరాలు, ప్రమాదానికి సంబంధించిన ఇతర సమాచారం తెలియాల్సి ఉంది.

# ఘనంగా ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు.

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12(జన సంఘర్షణ)**



ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలగౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం మెదక్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలగౌడ్‌తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కంఠరెడ్డి. తిరుపతిరెడ్డి మాట్లాడుతూ... ప్రజాసేవలో బాలగౌడ్ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. సామాజిక సేవతో పాటు పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ కన్వీనర్, కౌన్సిలర్ మామిళ్ల. ఆంజనేయులు,కౌన్సిలర్లు దీపక్ కుమార్, జుబేర్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ మాయ మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మణిక్ రెడ్డి, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పాపన్నపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, నాయకులు సోములు, మదన్ మోహన్ రావు, శ్రీనివాస్, రఘు, సాయి, నవీన్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ చెక్కులు పంపిణీ

**ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12(జన సంఘర్షణ)**



మెదక్ ఎమ్మెల్యే డైనమిక్ రోహిత్ రావు ఆదేశాల మేరకు ఈరోజు సీఎంఆర్ చెక్కులు మెదక్ మండల్ మంగళగుట్ట తండా, చిట్యాలలో పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు మార్గం నాగరాజు సర్పంచ్ అధ్యక్షులు యాదగిరి గౌడ్ సర్పంచులు రాజగౌడ్. రాములు.రాజబాబు. నర్సింలు, ఉపసర్పంచ్ వెంకటేశం.తిరుపతి రెడ్డి, బోయిని ఆంజనేయులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
సోమవారం
13 జులై 2026

# బాన్సువాడ పట్టణంలో పలు అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి


❑ ఆగ్రో ఆగ్రో పరిశ్రమల చైర్మన్ కాసుల బాలరాజ్ ....

కామారెడ్డి బ్యూరో./జులై 12/ (జనసంఘర్షణ)

బాన్సువాడ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి, ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బాన్సువాడ ఆర్డీవో రవీందర్ రెడ్డి మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి. మొదటగా బాన్సువాడ ఏరియా ఆసుపత్రిలో ఆసుపత్రికి వచ్చే రోగులు, రోగుల సహాయకుల మరియు ఆసుపత్రి వైద్యుల, సిబ్బంది భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన పోలీసు ఔట్‌పోస్ట్ ను, నియోజకవర్గంలోని వికలాంగులు సదరం క్యాంపు కొరకు కామారెడ్డి జిల్లా కేంద్రానికి వెళ్లి రావడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని గమనించి నియోజకవర్గ వికలాంగుల కొరకు శాశ్వత సదరం కేంద్రం ఆర్థోపెడిక్ వికలాంగుల సదరం ను ఏర్పాటు చేసి ప్రారంభించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ పట్టణ కేంద్రంలో 44 లక్షల రూపాయలతో నూతనంగా



నిర్మించిన బాన్సువాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం, బాన్సువాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ను కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తో కలిసి ప్రారంభోత్సవం చేసి బాన్సువాడ రూరల్ సీఐ తిరుపయ్య కు శుభాకాంక్షలు తెలిపారు. రజక సంఘం నిధులు 15 లక్షలతో నిర్మించిన కొత్త బాన్సువాడ రజక సంఘం నూతన భవనాన్ని ప్రారంభించి సంఘం సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ భాస్కర్, రూరల్ సీఐ తిరుపయ్య టోన్ సీఐ తుల శ్రీధర్, మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్ మాజీ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, నాయకులు ఖాలేఖ్,, యండి. దావూద్,





మజ్జు, పట్టణ ప్రజాప్రతినిధులు నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ స్టేషన్‌లో కలకలం..

❑ భార్య కళ్లెదుటే ప్రియురాలితో కలిసి భర్త ఆత్మహత్యాయత్నం..!

సికింద్రాబాద్/జులై 12 /(జనసంఘర్షణ)

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో ఒక వింత, దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది. కొంతకాలంగా తన ప్రియురాలు నీలవేణితో కలిసి కోయంబత్తూర్‌లో నివసిస్తున్నాడు. శిరీష్ అనే వ్యక్తి. విషయం తెలిసిన శిరీష్ భార్య కోయంబత్తూర్ వెళ్లి భర్తను, అతని ప్రియురాలిని హైదరాబాద్ తీసుకువస్తోంది. ఇంతలో తన భార్య కళ్లెదుటే ప్రియురాలితో కలిసి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో శబరి ఎక్స్‌ప్రెస్ రైలులో ఒక వింత, దిగ్భ్రాంతికర ఘటన చోటు చేసుకుంది. కొంతకాలంగా తన ప్రియురాలు నీలవేణితో కలిసి కోయంబత్తూర్‌లో నివసిస్తున్నాడు శిరీష్ అనే వ్యక్తి. విషయం తెలిసిన శిరీష్ భార్య కోయంబత్తూర్ వెళ్లి భర్తను, అతని ప్రియురాలిని హైదరాబాద్ తీసుకువస్తోంది. ఇంతలో తన భార్య కళ్లెదుటే ప్రియురాలితో కలిసి విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇందుకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కథనం ప్రకారం.. ఉద్యోగరీత్యా శిరీష్ కోయంబత్తూరులో ఉంటున్నాడు. అక్కడే మరో యువతితో ప్రేమాయణం కొనసాగిస్తున్నాడు. అయితే తనను వదిలేసి కోయంబత్తూర్‌లో ప్రియురాలితో ఉంటున్నాడనే విషయం తెలుసుకున్న అతని భార్య, అక్కడికి చేరుకుంది. పంచాయితీ అనంతరం భర్తను, అతని ప్రియురాలిని ఇద్దరినీ కలిసి హైదరాబాద్‌కు తీసుకురావడానికి ఆమె శబరి ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణమయ్యారు. రైలు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌కు చేరుకోవడానికి మరో ఐదు నిమిషాలు మాత్రమే సమయం ఉందనగా, శిరీష్, అతని ప్రియురాలు నీలవేణి ఇద్దరూ ముందస్తు ప్రణాళికతో వెంట తెచ్చుకున్న విషాన్ని భార్య ముందే తాగేశారు. రైలు ప్లాట్‌ఫారమ్‌పైకి రాగానే వారు స్పృహతప్పి పడిపోవడంతో భార్య గట్టిగా కేకలు వేసింది.



సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు తక్షణమే స్పందించి, బాధితులిద్దరినీ అత్యవసర చికిత్స నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కుటుంబ కలహాలు, వివాహేతర సంబంధమే ఈ ఘోరానికి కారణమని భావిస్తున్న రైల్వే పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

# తెలంగాణ రక్షణ సేన పార్టీకి గుర్తింపునివ్వండి

❑ టిఆర్ఎస్ పేరు పై వేయ్యి అభ్యంతరాలను మాకు ఇవ్వండి
❑ కేంద్ర ఎన్నికల కమిషన్ కు టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ లేఖ


హైదరబాద్,/జులై 12/( జన సంఘర్షణ)

ఎన్నికల సంఘం ఆమోదించిన అనేక పార్టీల పేర్లు ఒకేలా ఉన్నాయి. ఒక్క తెలంగాణలోనే తెలంగాణ రాజ్య సమితి, తెలంగాణ రక్షణ సమితి పేర్లతో రెండు పార్టీలకు గుర్తింపునిచ్చారు. వాటికి లేని అభ్యంతరాలు తెలంగాణ రక్షణ సేన పై ఎందుకు మా పార్టీ రిజిస్ట్రేషన్ ను వ్యతిరేకిస్తూ వచ్చిన వెయ్యి అభ్యంతరాలను మాకు పంపండి తెలంగాణ రక్షణ సేన పార్టీకి గుర్తింపునివ్వాలని పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవిత విజ్ఞప్తి చేశారు. ఈ నెల 7న ఢిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కేంద్ర ఎన్నికల కమిషన్ కు రిప్లయ్ ఇచ్చారు. తెలంగాణ రక్షణ సేన ప్రధాన కార్యదర్శి హోదాలో అనిల్ కుమార్ ఆదివారం కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ తో ఎన్నికల కమిషనర్ లకు లేఖ రాశారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రక్షణ సేన పార్టీ పేరును తమకు కేటాయిస్తూ ఈ ఏడాది ఏప్రిల్ 28న లేఖ ద్వారా సమాచారం ఇచ్చిందని తెలిపారు. కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ రక్షణ సేన పార్టీ తమకు కేటాయించడంతో తెలంగాణ వ్యాప్తంగా 105 అసెంబ్లీనియోజకవర్గాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించుకోవడం తో పాటు పార్టీ నిర్మాణ పరమైన ఇతర కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. కేంద్ర ఎన్నికల కమిషన్ జూన్ 23న తమకు లేఖ రాస్తూ తెలంగాణ రక్షణ సేన పార్టీ రిజిస్ట్రేషన్ పై సుమారు వెయ్యి అభ్యంతరాలు వచ్చాయని పేర్కొన్నారని వివరించారు.. కానీ ఇంత వరకు ఆ అభ్యంతరాల్లో ఒక్కటి కూడా తమకు పంపలేదని తెలిపారు.. అభ్యంతరాలు ఎవరు తెలిపారు.. ఆయా అభ్యంతరాల్లో ఏమి పేర్కొన్నారు అనే వివరాలు కూడా ఇవ్వలేదన్నారు.. అసలు అభ్యంరాతలనే తమకు పంపకుంటే తాము సమాధానం ఎలా చెప్పగలమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభా మూడున్నర కోట్లు అని.. వెయ్యి అభ్యంతరాలు వచ్చాయనే సంఖ్యను చూపిస్తూ ఈసీ నిర్ణయం సరికాదన్నారు అసలు అభ్యంతరాల వెనుక లీగల్ మెరిట్ ఏంటీ అనేది పరిశీలించాలి, ఎవరైనా కావాలనే గ్రూపులుగా ఏర్పడి ప్లాన్ ప్రకారం ఇదంతా చేయించారా అనేది తమకు అబ్జెక్షన్ కాపీలు ఇస్తేనే తెలుస్తుంది. ఈసీ ఆమోదించిన పేరును నమ్ముకొని సంస్థాగతంగా పార్టీ బలోపేతం చేసుకున్నామని.. ఇప్పుడు ఆ పేరును మార్చుకోవాలని అంటే అది తమకు తీవ్ర నష్టం అన్యాయం చేసినట్లు అవుతుందని తెలిపారు. ఢిల్లీ హైకోర్టు ఆదేశించినట్టుగా తాము ఈసీ ఎదుట వ్యక్తిగత విచారణ హాజరవాడానికి ముందే తమ పార్టీపై వచ్చిన అన్ని అభ్యంతరాల కాపీలను ఇవ్వాలని కోరారు. అప్పుడు మాత్రమే తాము సరైన సమాధానం చెప్పుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రతిపాదిత “తెలంగాణ రక్షణ సేన” అనే పేరును మేము పూర్తి సదుద్దేశంతో స్వతంత్రంగా ఆలోచించి పెట్టిన పేరు అని వివరించారు”తెలంగాణ రక్షణ సేన” అనే పేరుతో దేశంలో మరే ఇతర రాజకీయ పార్టీ కూడా నమోదు కాలేదని.. ఇది ఏ గుర్తింపు పొందిన లేదా నమోదైన రాజకీయ పార్టీ పేరును పోలిలేదని అన్నారు. రెండు పార్టీల పేర్ల మధ్య పోలికలను నిర్ధారించుకునేప్పుడు రాజకీయ పార్టీ యొక్క పూర్తి పేరును ఒకే సమగ్ర రూపంగా భావించాలని.. కానీ అందులోని విడి పదాలను ముక్కలు చేసి లేదా విడదీసి చూడకూడదన్నారు. ఎన్నికల కమిషన్ తమకు పంపిన అభ్యంతరాల్లోని తెలంగాణ రక్షణ సమితి (డెమోక్రాటిక్)




(2024) తెలంగాణ రాజ్య సమితి 2023) అనేవి వేర్వేరు పేర్లు.. విభిన్న ఉచ్చారణ, నిర్మాణం, గుర్తింపు, నాయకత్వం, సంస్థాగత శైలి తో పాటు ప్రజల్లో వేర్వేరు గుర్తింపు కలిగిన రాజకీయ పేర్లు అని వివరించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 లోని సెక్షన్ 29 కింద ప్రతిపాదిత “తెలంగాణ రక్షణ సేన” పార్టీ గుర్తింపు కోసం తాము చేసుకున్న దరఖాస్తును పరిశీలించి ఆమోదించాలని విజ్ఞప్తి చేశారు.

# పదవీ విరమణ




మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన పబ్బతి. శ్రీనివాస్‌రెడ్డి ఆర్టీసీలో ఇన్‌చార్జి అకౌంట్స్ ఆఫీసర్‌గా సుదీర్ఘకాలం నిబద్ధతతో సేవలందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి హాజరై శ్రీనివాస్‌రెడ్డి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కంఠరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ జీవితంలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వర్తించి సహోద్యోగుల ప్రశంసలు పొందడం గొప్ప విషయమన్నారు. ఆర్టీసీలో సుదీర్ఘకాలం సేవలందించిన శ్రీనివాస్‌రెడ్డి సేవలు సంస్థకు చిరస్మరణీయమని కొనియాడారు.పదవీ విరమణ ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సేవా కార్యక్రమాలకు కొత్త ఆరంభమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతూ సమాజ సేవలోనూ చురుకైన పాత్ర పోషించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాణిక్ రెడ్డి,ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మాజీ కౌన్సిలర్ మాయ. మల్లేశం, పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు సోములు వెంకటేశం సెట్, మదన్ మోహన్ రావు ,గంజి ప్రభాకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగవిరమణ అభినందన సభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మున్సిపల్ చైర్మన్ అరెళ్ల మల్లికార్జున్ గౌడ్ ఐదు వార్డు కౌన్సిలర్ మామిడ్ల ఆంజినేయులు.

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12(జన సంఘర్షణ)



మెదక్ జిల్లా పాపన్నపేట మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ప్రతీ ప్రభుత్య ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున గౌడ్ అన్నారు.పబ్బతీ శ్రీనివాస్ రెడ్డి ఆర్టీసీలో ఇంచార్జి అకౌంట్ ఆఫీసర్‌గా సుదీర్ఘకాలం సేవలు అందించి పదవి విరమణ పొందిన సందర్భంగా ఆదివారం మెదక్ పట్టణంలోని సాయి బాలాజీ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో పాల్గొని వారిని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మెదక్ పట్టణ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మామిళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జులై 12: (జన సంఘర్షణ)



మెదక్ జిల్లా పాపన్నపేట్ మండలం ఎల్లాపూర్ గ్రామానికి చెందిన చాకలి.రమేష్ నూతన గృహప్రవేశం, పిల్లల పుట్టు పంచలు కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు .ఈ సందర్భంగా చిన్నారులను ఆశీర్వదించి, వారు ఉన్నత స్థాయికి ఎదిగి ఉజ్వల భవిష్యత్తును సొంతం చేసుకోవాలని ఆకాంక్షించారు.
అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి నూతన గృహంలో సుఖశాంతులు, ఐశ్వర్యాలు నెలకొనాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్ రెడ్డి పాల్గొన్నారు.

## రెంజల్ మండల్ పరిధిలో బోర్గం గ్రామంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న రెండవ వర్ధంతి సభ




రెంజల్/జులై 12/(జన సంఘర్షణ)

రెంజల్ మండల్ పరిధిలో బోర్గం గ్రామంలో కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ అన్న రెండవ వర్ధంతి సభ జరిగింది ఇందులో AIUKS రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్టి నాగన్న గుమ్మల గంగాధర్ AIUKS రాష్ట్ర అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పార్వతి రాజేశ్వర్ రాయల చంద్రశేఖర్ అన్నచిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. గా పనిచేస్తూ జూన్ నెల 2024 లో మృతి చెందటం జరిగింది తాను మోడీ కేంద్ర ప్రభుత్వం మోడీ రైతు వ్యతిరేక 3 చట్టాలను వ్యతిరేకంగా పోరాటాలు చురుకుగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తాను విద్యార్థి సంఘంలో నుంచి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా అనేక పోరాటాల్లో పేదలకు భూములు పంచటము జరిగింది . తాను నమ్మిన సిద్ధాంతం కొరకు కడదాక నిలబడ్డాడు తన ఆశయము కొనసాగిస్తున్నాం రాయల చంద్రశేఖర్ అన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిద్దెపెద్దులు ప్రధాన కార్యదర్శి పశువుల గోపాల్ సహాయ కార్యదర్శి సిద్దపోశెట్టి, కోశాధికారి చాకలి సాయిలు, ఎర్రన్న .కాశ .రవి .కామయ్య అమీర్ మీరా షాప్ తో తదితరులు పాల్గొన్నారు.

## జీవన ప్రయాణం



సూర్య కిరణాలు లేలేత నవ్వులతో...
ఉషస్సు పలికే మధుర స్వాగతం తో...
ప్రకృతి తన ఒడిని విప్పింది
కొత్త ఆశల రెక్కలు తొడిగింది.
కలల తీరాల వైపు సాగే పయనం
ఓటమిని జయించే నిరంతర సాధన
కష్టాల చీకటి తెరలను తొలగించి
కన్నీటిని తుడిచే మనిషి ప్రయత్నం
నదీ ప్రవాహంలా సాగిపోవాలి
ఏ అడ్డంకులనైనా దాటిపోవాలి
కొండకోనలు, లోయలు దాటుతూ
సముద్రంలో కలవడమే కదా గమ్యం
జీవితం ఒక అందమైన పుస్తకం
అందులో ప్రతి పేజీ ఒక కొత్త అనుభవం
ఎత్తు పల్లాలు లేని దారి ఎక్కడుంది?
కష్టాలు లేని జీవితం ఎక్కడ ఉంది?
గతం ఒక తీపి జ్ఞాపకంగా..
వర్తమానం ఒక చక్కని అవకాశం గా...
భవిష్యత్తు ఒక అద్భుత స్వప్నంగా...
ముందుకు సాగిపోవాలి నిరంతరం
చిరునవ్వుల పూలు పూయించాలి
సహనంతో జీవితాన్ని గెలవాలి
మట్టిలో పుట్టిన మానవ జీవితానికి...
మంచి మనసే కదా అసలైన ఆభరణం
ప్రతిక్షణం ఒక నూతన ఉత్సాహం
ప్రతి ఉదయం ఒక గొప్ప సందేశం
ఆశావాదమే ఈ జీవన యాత్రకు బలం
అదే మన విజయానికి అసలు మూలం!

కలం: బత్తుల వెంకటేశ్వర్లు, చర్ల

## అనారోగ్యంతో వృద్ధురాలు మృతి



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12: (జన సంఘర్షణ)

మెదక్ జిల్లా రామాయంపేట మండలం అక్కన్నపేట గ్రామానికి చెందిన రాగి లక్ష్మి (86) అనే వృద్ధ మహిళ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మికి ఇద్దరు కుమారులు, కూతుర్లు ఉన్నట్టు తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతి పట్ల గ్రామ సర్పంచ్ తో పాటు, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు సంతాపం వ్యక్తం చేశారు.

## మాజీ రాజ్యసభ సభ్యులు వి హాచ్ రాక

◆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చర్ల మండలం, జులై 12(జనసంఘర్షణ):




భద్రాచలంకి, సోమవారం ఉదయం 08:00 గంటలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజ్యసభ సభ్యులు వీ. హనుమంతరావు వి.హెచ్. భద్రాచలం విచ్చేస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన, మహిళా, ఎన్ఎస్‌యూఐ, సేవాదళ్, ఇంటింటి కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు అందరూ తప్పనిసరిగా ఉదయం 08:00 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి సమయానికి చేరుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, పార్టీ కార్యక్రమాల విజయానికి ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

## నాని ఈవీ మోటార్స్ షోరూంను ప్రారంభించిన మాజీ డిసిసిబి.....

బాన్సువాడ,/జూలై 12/(జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా కేంద్రంవినాయక్ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన నాని ఈవి మోటార్స్ షోరూమ్ ను ఆదివారం మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, నూడా ఛైర్మెన్ కేశవేణు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నాని ఈవి మోటార్స్ యాజమాన్యం వర్ని మండలం నెహ్రూ నగర్ గ్రామ మాజీ సర్పంచ్ నాని కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఉమ్మడి వర్ని మండల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా పడాలని మల్లన్న స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు

ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12: (జన సంఘర్షణ)



వర్షాలు సమివృద్ధిగా పడాలని పండి పంటలతో ప్రజలు సంతోషంగా వుండాలని మల్లన్న స్వామి దేవాలయ వ్యవస్థాపక ఆలయ పూజారి మల్లన్న స్వామి వారికి ప్రార్థనలు చేశారు. మంబోజిపల్లి కోయగుట్ట మల్లన్న ఆలయంలో భక్తుల సందడి.మెదక్ మండల పరిధిలోని మంబోజిపల్లి గ్రామ శివారులో గల కోయగుట్ట మల్లికార్జున (మల్లన్న) స్వామి ఆలయంలో ఆదివారం వేకువజాము నుంచే ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారిమల్లన్న ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు, మహామంగళహారతి నిర్వహించారు.అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోని హనుమాన్ ఆలయం, భూదేవి మాత, రేణుకా మాత, నాగదేవత ఆలయాల్లో కూడా ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులు మొక్కుబడులు తీర్చుకుంటూ ఒడి బియ్యం సమర్పించి అమ్మ వారిని,స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించగా భక్తులు ప్రసాదాన్ని స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తుల రద్దీతోఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

## రోడ్డు ప్రమాదంలో ట్యాంకర్ టైరు కింద నలిగి..



హైదరాబాద్/జూలై 12/( జన సంఘర్షణ)

హైదరాబాద్, గచ్చిబౌలి: వేగంగా దూసుకొచ్చిన వాటర్ ట్యాంకర్ ఢీ కొట్టడంతో ఓ యువతి మృతి చెందగా మరో యువతి గాయపడింది. గచ్చిబౌలి ఇన్స్పెక్టర్ బాలరాజు తెలిపిన వివరాల మేరకు.. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం కాట్రపల్లికి చెందిన మల్లం భవాని(23) ఇందిరానగర్ పీజీ హాస్టల్లో ఉంటూ టెలికాంనగర్లోని గోకలర్స్‌ సేల్స్ గర్ల్ పని చేస్తోంది. మరో సేల్స్ గర్ల్ ఎస్.సుహాసిని (30) అంజయ్యనగర్లోని లక్ష్మీ హాస్టల్లో నివాసం ఉంటోంది. గురువారం రాత్రి 11.20 గంటల సమయంలో సుహాసిని, భవాని కలిసి భోజనానికి వెళ్లారు. ట్రిపుల్ ఐటీ నుంచి గచ్చిబౌలి ఫ్లై ఓవర్ సమీపంలో వెనక నుంచి వాటర్ ట్యాంకర్ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. వెనక కూర్చున్న భవాని టైర్ కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. సుహాసిని తీవ్రంగా గాయపడింది.

## వడ్ల సదాశివుడు ప్రథమ వర్ధంతి

◆ నివాళులర్పించిన కంఠరెడ్డి తిరుపతిరెడ్డి.



ఉమ్మడి మెదక్ జిల్లా ప్రతినిధి జూలై 12(జన సంఘర్షణ)

పాపన్నపేట మండలం ఎంపీటీసీల ఫోరమ్ మాజీ అధ్యక్షులు వడ్ల. కుబేరుడు అన్నా వడ్ల.సదాశివుడు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం మిన్ పూర్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంఠరెడ్డి.తిరుపతిరెడ్డి పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. సదాశివుడు చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాల గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలీస్ వెంకట్రామిరెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్యరెడ్డి,నాయకులు సోములు, వెంకటేశం సేట్, గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో రాష్ట్ర మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పర్యటన

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, భద్రాచలం, జులై 12(జనసంఘర్షణ):



రాష్ట్ర మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు భద్రాచలంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనం పొందారు. ఎస్సీ వర్గీకరణ అమలు, రోస్టర్ విధానం రద్దు కోసం నిర్వహించిన మహా ర్యాలీ, బహిరంగ సభలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక వెంకటస్వామి ని పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పూనెం కృష్ణ , సీనియర్ నాయకులు రత్నం రమాకాంత్, బుడగం శ్రీనివాస్, చింతీరాల రవికుమార్, కొండిశెట్టి కృష్ణమూర్తి, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, భీమవరపు వెంకటరెడ్డి, అరికెల్ల తిరుపతి రావు, చుక్కా సుధాకర్, భద్రాచలం 12వ వార్డు సభ్యులు కారం దుర్గారావు, చింతాడి రామకృష్ణ, ఎండి బషీర్, భద్రాద్రి కొత్తగూడెం ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ కొప్పుల శ్రీను, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గాడి విజయ్, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి మాచినేని భాను, యూత్ గాడి రాజేష్, అవులురి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు తెలంగాణ రాష్టం సిద్దిపేట చింతల నిర్మల గోవర్ధన్ రెడ్డి

◆ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ వైస్ ప్రెసిడెంట్

సిద్దిపేట/జూలై12/(జన సంఘర్షణ)

జిల్లా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళ ప్రెసిడెంట్ ఎర్రబెల్లి స్వర్ణ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా మహిళ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముద్దం లక్ష్మీ ఆధ్వర్యంలో మహిళ రివ్యూ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ నిర్వహించడం జరిగింది..ఈ రివ్యూ మీటింగ్ కి సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి శ్రీమతి చింతల నిర్మల రెడ్డి గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.. ఈ సందర్భంగా చింతల నిర్మల రెడ్డి మాట్లాడుతూ..స్పెషల్ ఇంటెన్సివ్ మీటింగ్ ప్రోగ్రామ్ పై మహిళలకు అవగాహన కల్పించి. ప్రతి మహిళకు ఆ ఓటు పత్రం చూపించి వివరించారు..క్షేత్రస్థాయిలో ఎక్కడ దొంగ ఓట్లకు ఆస్కారం లేకుండా పకడ్బందీగా పరిశీలించి ప్రతి ఓటుని తొలగించే ప్రక్రియ చేపట్టాలని అని చెప్పారు..అలాగే మహిళల కు 33% రిజర్వేషన్ బిల్లు వెంటనే అమలు చేయాలని మీటింగ్ కి హాజరైన మహిళల చేత ఆజ్ కరో అభి కరో ద్వారా స్వయంగా మిస్డ్ కాల్ ఇచ్చి పోస్ట్ కార్డు రూపం లో కేంద్ర ప్రభుత్వం కి పంపారు..పార్టీ బలోపేతం సంస్థాగత సమావేశం ప్రజలతో మాట్లాడటం కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుంది అని అన్నారు..మన ప్రభుత్వం




అందిస్తున్న ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ పార్టీ మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తదితర విషయాలు గురించి మాట్లాడారు..మహిళ కాంగ్రెస్ బలోపేతం మే లక్ష్యం గా ప్రతి ఒక్క మహిళ పని చేయాలని సూచించారు.. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ ఉమాదేవి, బ్లాక్ ప్రెసిడెంట్ లహరి, కళావతి, విజయలక్ష్మి, అనిత భాగ్యలక్ష్మి, సునీత, సోనీ, లక్ష్మీరెడ్డి, పద్మ, జిల్లా ముఖ్య మహిళలు తదితరులు పాల్గొనారు.

# నన్ను చంపడానికి నర్ర శైలజ నేతి నరేష్ కుట్ర పన్నుతున్నారు

కోటగిరి/జూలై 12/(జన సంఘర్షణ/అశోక్ కామ్రే

నన్ను చంపడానికి నా భార్య నర్రా శైలజ ఆమెతో సుమారు సంవత్సరం పైగా సహజీవనం చేస్తున్న నేత్రి నరేష్ ఇద్దరు కలిసి వారికి అడ్డు వస్తున్నానని నన్ను అడ్డు తొలగించడం కోసం కొంతమంది గుండాలతో చంపడానికి యత్నం చేస్తున్నారని ,ఈ విషయంపై కోటగిరి పోలీస్ స్టేషన్లో ఆదివారం 12వ తేదీన ఫిర్యాదు చేసినట్టు నాకు రక్షణ కల్పించాలని బాధితుడు నర్ర శైలజ భర్త నర్ర స్వామి మీడియాకు తెలిపారు. నర్ర శైలజకు ఆమె తల్లి గైని సావిత్రి తో పాటు మిగతా కొంతమంది ఆమెకు సపోర్ట్ చేస్తున్నారని అన్నారు. నేతి నరేష్ అనే వ్యక్తి సంవత్సరం నుంచి నర్ర శైలజతో సహజీవనం చేయటం వల్ల ఓవైపు నా జీవితం రోడ్డున వేయడమే కాకుండా ఇదే శైలజ సుమారు 12 మంది వ్యక్తులతో పరిచయం ఏర్పాటు చేసుకొని శారీరక సంబంధాలు ఏర్పాటు చేసుకొని శారీరక సంబంధాలు ఏర్పాటు చేసుకొని , అమాయక వ్యక్తులను నయవంచిన చేసి, ఆకట్టుకొని ,వారి జీవితాలను రోడ్డున వేసిందని, పైసలు, వస్తువులు, విలువైన నగలు ,బంగారం వసూలు చేసి తప్పుడు ఫిర్యాదులు చేసి తప్పుడు కేసులు చేసి ఇబ్బంది పాలు చేసిందని ఇలాగే బ్లాక్మెయిల్ చేస్తూ ఎంతో మంది వ్యక్తుల కుటుంబాలను రోడ్డున పడేస్తుందని, తప్పుడు కేసులు, తప్పుడు ఫిర్యాదుల పేరుతో చాలామంది వ్యక్తులను భయభ్రాంతులను గురిచేస్తుందని అన్నారు. అలాంటి మాయలేడికి తగిన గుణపాఠం చెప్పాలని పోలీసు వ్యవస్థ సహకరించాలని ఆమెపై తక్షణమే విచారణ జరిపి ఎంతో మంది కుటుంబాలు రోడ్డున పడకుండా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. నాకు చంపడానికి సుపారి సైతం ఇవ్వడం జరిగిందని ఎప్పటికైనా చంపుతారని నాకు రక్షణ కల్పించాలని పేర్కొన్నారు. నన్ను చంపి వారు ఇద్దరూ వివాహం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని. నేత్రి నరేష్ భార్యను సైతం తీవ్రంగా హింసలు చేస్తున్నారని ఇరువురు కలిసి ఆమె సైతం అనేక ఇబ్బందులు పెట్టడం వల్ల ఆమె మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. మాకు పోలీసు వ్యవస్థ న్యాయం చేయాలని అన్నారు. కోటగిరి ఎస్సై తనకు న్యాయం చేయాలని అన్నారు.





జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం తెలుగు దినపత్రిక
సోమవారం
13 జులై 2026

# పెళ్లి పేరుతో మోసం చేశాడంటూ సర్పంచ్పి యువతి ఫిర్యాదు

- జల్లాపల్లి సర్పంచ్ దస్తగిరి పరాన్ కనిపించని వైన్యం
- అతనితోపాటు ఆర్ఎంపీ డాక్టర్ ఇలియాజ్
- అమ్మాయికి అబార్షన్ చేయించి మోసం చేసి ముఖం చాటేసిన వ్యక్తి ఆర్ఎంపీ డాక్టర్
- పెళ్లి పేరుతో మోసం చేశాడంటూ సర్పంచ్పి యువతి ఫిర్యాదు
- తొమ్మిదేళ్లుగా నమ్మించి మోసం చేశాడని ఆరోపణలు..
- రాజకీయ కుట్రేనని సర్పంచ్ దస్తగిరి ఖండన








బోధన్/, జులై 10/(జన సంఘర్షణ)/: సీనియర్ రిపోర్టర్ అశోక్ కా(మ్రే)

పెళ్లి చేసుకుంటానని నమ్మించి తొమ్మి దేళ్లుగా మోసం చేశాడంటూ పోతంగల్ మండలం జల్లాపల్లి ఫారం గ్రామ సర్పంచ్ దస్తగిరిపై ఓ యువతి బోధన్ టౌన్ పోలీసు లకు ఫిర్యాదు చేసింది. బాధితురాలు సీమ గురువారం మీడియాతో మాట్లాడుతూ.. పాఠశాల దశ నుంచే తనను ప్రేమిస్తున్నా నని వెంటపడి, తర్వాత వివాహం చేసు కుంటానని నమ్మించాడని ఆరోపించింది. తనకు జరిగిన రెండు వివాహాలు కూడా దస్తగిరి ప్రేరేపణతో విడాకుల వరకు వెళ్లాయ ని, అనంతరం తనతో పలువురేళ్లు సహజీవ సం చేశాడని తెలిపింది. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూడా పెళ్లి చేసుకుంటానని చెబుతూ కాలయాపన చేసి, ప్రస్తుతం పెళ్లికి నిరాకరిస్తున్నాడని ఆరోపించింది. తనకు రెండుసార్లు గర్భం దాల్చగా గర్భస్రావం చేయించాడని, అనంతరం తన అనుమతి లేకుండా గర్భసంచి తొలగించేలా చేశారని కూడా సీమ ఆరోపించింది. ఈ వ్య వహారంలో స్థానిక ఆర్ఎంపీ వైద్యుడు కూడా సహకరించాడని పేర్కొంది. మహిళా సంఘాలను ఆశ్రయించినా స్పందన రాకపోవడంతో బోధన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. న్యాయం జరగకపోతే సర్పంచ్ ఇంటి ఎదుట ఆందోళన చేపడతానని హెచ్చరించింది.



అయితే ఈ ఆరోపణలను సర్పంచ్ దస్తగిరి ఖండించారు. ప్రతిపక్షాలు రాజకీయ కక్షతతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, ఈ వ్యవహారంతో తనకు ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. చట్టపరంగా ఎదుర్కొనేందు కు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు.

గమనిక: ఇవి బాధితురాలు చేసిన ఆరోప ణలు మాత్రమే. వీటిపై పోలీసుల విచారణ, న్యాయపరమైన ప్రక్రియ కొనసాగుతోంది. దర్యాప్తు పూర్తయ్యే వరకు ఆరోపణలు నిరూ పితమైనవిగా పరిగణించరాదు.

# అంగన్వాడీల హక్కుల సాధనకు పోరాటాలే శరణ్యం

- చాలీచాలని వేతనాలు.. అధిక పనిభారం
- అంగన్వాడీలను బానిసలుగా చూస్తున్న ప్రభుత్వం
- సమస్యలు పరిష్కరించకుంటే సచివాలయాన్ని ముట్టడిస్తాం
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా
- భద్రాచలంలో అంగన్వాడీల పాదయాత్ర ప్రారంభించిన పాషా, మేయర్
- మన్యం వీరుల చిత్రపటాలకు పూలమాలలు
- అరుణ వర్ణమైన పట్టణం
- అడుగడుగునా బ్రహ్మారథం






భద్రాద్రికొత్తగూడెం జిల్లా, భద్రాచలం,జులై 12(జనసంఘర్షణ):
భద్రాచలం, అంగన్వాడీల హక్కుల సాధనకు రాజీలేని పోరాటాలే శరణ్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే షబీర్ పాషా స్పష్టం చేశారు. చాలీచాలని వేతనాలు ఇస్తూ, మోయలేని పనిభారాన్ని మోపుతూ అంగన్వాడీ ఉద్యోగులను ప్రభుత్వం బానిసలుగా చూస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం ఇదే నిర్లక్ష్య వైఖరిని కొనసాగిస్తే ఉద్యమాన్ని ఉధృతం చేసి సచివాలయాన్ని ముట్టడిస్తామని పాషా హెచ్చరించారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను ఆదివారం భద్రాచలంలో కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ తో కలిసి సాబీర్ పాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా మన్యం వీరుల చిత్రపటాలకు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అరుణ పతాకాలు చేతబూనిన అంగన్వాడీలు, ఏఐటీయూసీ నాయకులు కదం తొక్కారు. ఎర్రజెండాలతో భద్రాచలం పట్టణం అరుణవర్ణాన్ని సంతరించుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ సెంటర్లో రెడ్డి అరుణ గోనె మణి అధ్యక్షతన జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ అంగన్వాడీల సేవలను ప్రభుత్వం గుర్తించడం లేదని మండిపడ్డారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నిత్యం సేవలందిస్తున్న అంగన్వాడీలపై సంబంధం లేని అదనపు విధులను మోపడం వెట్టిచాకిరీ చేయించడమేనన్నారు.ఒకవైపు చాలీచాలని వేతనాలు, మరోవైపు అధిక పనిభారంతో అంగన్వాడీల జీవితాలను ప్రభుత్వం దుర్భరంగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక హామీలను విస్మరించడం ప్రభుత్వానికి తగదన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించి, పనిభారాన్ని తగ్గించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి చర్చల పేరుతో కాలయాపన చేస్తే సహించేది లేదని ఈ సందర్భంగా పాషా హెచ్చరించారు. అంగన్వాడీల పోరాటానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన ప్రకటించారు. హక్కులు సాధించే వరకు ఉద్యమ జెండాను దించేది లేదని, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం దిగిరాకుంటే వేలాది మంది అంగన్వాడీలతో సచివాలయాన్ని ముట్టడించి తమ సత్తా చాటుతామని హెచ్చరించారు. ఐసిడిఎస్ కు సరిపడా బడ్జెట్ కేటాయించాలని నెలకు 18 వేల వేతన హామీని నిలబెట్టుకోవాలని అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బిఎల్ఓ విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని పదవీ విరమణ పొందిన వారికి బకాయిలు వెంటనే చెల్లించాలని అంగన్వాడీల పై పెరుగుతున్న పని ఒత్తిడిని తగ్గించాలని అన్నారు. పాదయాత్రకు పట్టణంలో అడుగడుగునా ఘన స్వాగతం లభించింది. వివిధ ప్రాంతాల్లో కార్మికులు, ప్రజలు పాదయాత్రకు సంఘీభావం ప్రకటించారు. అరుణ పతాకాలు, నినాదాలతో భద్రాచలం వీధులు మార్మోగాయి. అంగన్వాడీల ఐక్యత, పోరాట స్ఫూర్తితో పాదయాత్ర ఉత్సాహభరితంగా కొనసాగింది. రెండు రోజులపాటు సాగే పాదయాత్ర తొలి రోజు భద్రాచలం మీదుగా సారపాక, బూర్గంపాడు, పాల్వంచ మండలంలోని జగన్నాధపురం వరకు సాగింది. సారపాకలో ఐటిసి కార్మిక సంఘాల నాయకులు హరిప్రసాద్, పోటు రంగారావు, నాగభూషణం తదితరులు పాదయాత్రకు సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. రెండవ రోజు పాదయాత్ర సోమవారం జగన్నాధపురం లోని పెద్దమ్మ తల్లి దేవాలయం నుండి ప్రారంభమై,కలెక్టరేట్ వరకు సాగనుంది. కలెక్టరేట్ ఎదుట వందలాదిమంది అంగన్వాడీలు అంగన్వాడీ వర్కర్ల తో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి, కార్యదర్శి నండూరి కరుణకుమారి,రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ సీతామహాలక్ష్మి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శులు సింగు నరసింహారావు, నరాటి ప్రసాద్, సిపిఐ ఎఐటియుసి మహిళా సమాఖ్య నాయకులు కల్లూరి వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, సరిరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, వేల్పుల మల్లికార్జున్, అన్నారపు వెంకటేశ్వర్లు,ఏపూరి వెంకటేశ్వరరావు, ఎస్వీఎస్ నాయుడు మీసాల భాస్కరరావు, మా రెడ్డి శివాజీ,కంభం మెట్టు శ్రీనివాస్,సాధన పల్లి సతీష్ రామిరెడ్డి, అశోక్, సత్తినేడు సాయిరాం, రుద్ర బ్రదర్స్, చింతల రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోచారం ప్రాజెక్టు రూ.3.58 కోట్ల నిధులు మంజూరు

- ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషితో మరమ్మతులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

ఎల్లారెడ్డి,/జూలై 12/(జన సంఘర్షణ)
వందేళ్ల చరిత్ర కలిగిన పోచారం ప్రాజెక్టు మరమ్మత్తుల కోసం రాష్ట్ర ప్రభుత్వ నిధులు విడుదల చేసింది. గత వర్షాకాలం పురాతన పోచారం ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కొట్టుకుపోయి గండిపడే పరిస్థితి వచ్చిన విషయం తెలిసిందే. ఉమ్మడి రాష్ట్రంలో ప్రాజెక్ట్ మరమ్మత్తు కోసం చేసిన ప్రతిపాదనలు చెత్త బుట్టల పాలైన విషయం తెలిసిందే. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో నాగిరెడ్డిపేట మండలం పోచారం ప్రాజెక్టు అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యే మదన్ మోహన్ కృషి ఫలితంగా పోచారం ప్రాజెక్టులో శాశ్వత మరమ్మతుల కోసం మొత్తం రూ.3.58 అనుమతులు మంజూరయ్యాయి. ఇందులో వరదల కారణంగా దెబ్బతిన్న రైట్ ఫ్లాంక్ కోర్ వాల్, అబట్మెంట్, డౌన్జమ్ వింగ్ వాల్, రిటర్న్ వాల్స్ శాశ్వత మరమ్మతులకు రూ.1.24 మంజూరు చేస్తూ ఇరిగేషన్ కమాండ్ ఏరియా డెవలప్మెంట్ శాఖ నిధుల విడుదల ఉత్తర్వులు జారీ చేసింది. అదే విధంగా ఎడమ ఫ్లాంక్ వీర్, మధ్య వీర్, కుడి ఫ్లాంక్ వీర్ శాశ్వత మరమ్మతులు, సెక్షన్ అభివృద్ధి, ఆర్.ఎఫ్. బ్రిడ్జి మరమ్మతులు, ఎర్తెన్ బండ్ టో డ్రైన్స్ పునరుద్ధరణ తదితర పనులకు రూ.2.34 కోట్లు మంజూరు చేస్తూ ఈ నెల 10న ప్రభుత్వం జీవో విడుదల చేసింది.ఈ రెండు జీవోల ద్వారా పోచారం ప్రాజెక్టు భద్రత మరింత బలోపేతం కావడంతో పాటు వరదల వల్ల కలిగే నష్టాలను తగ్గించేందుకు శాశ్వత పరిష్కారం లభించనుంది. అలాగే ఆయకట్టు రైతులకు సాగునీటి సరఫరా మరింత సురక్షితంగా, సమర్థవంతంగా అందే అవకాశం ఏర్పడనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలు నియోజకవర్గ అభివృద్ధి తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పోచారం ప్రాజెక్టు బలోపేతానికి అవసరమైన నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిధుల మంజూరుతో పోచారం ప్రాజెక్టు పరిధిలోని రైతులు, స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మదన్ మోహన్ కి తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# కరాటే పోటీల్లో బంగారు పతకం కైవసం చేసుకున్న కానిస్టేబుల్ అరుణ్ కుమార్

కోటగిరి/ జూలై 12/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా కోటగిరి పోలీస్ స్టేషన్కు ఇది ఎంతో గర్వకారణమైన క్షణం. ఇక్కడ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ఎ. అరుణ్ కుమార్, ప్రతిష్టాత్మకమైన తెలంగాణ రాష్ట్ర పోలీస్ స్పోర్ట్స్ మీట్లో జరిగిన కరాటే పోటీల్లో బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు.మల్కాజ్గిరి కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ హై-ప్రొఫైల్ క్రీడాకూటంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ సిబ్బంది నుండి తీవ్రమైన పోటీ ఎదురైంది. ఈ పోటీలలో కానిస్టేబుల్ అరుణ్ కుమార్ అసాధారణమైన మార్షల్ ఆర్ట్స్ నైపుణ్యాలను, క్రమశిక్షణను పట్టుదలను ప్రదర్శించి అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆయన సాధించిన ఈ అద్భుతమైన విజయం కోటగిరి పోలీస్ స్టేషన్తో పాటు నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ మొత్తానికి ఎంతో కీర్తి ప్రతిష్టలను తీసుకువచ్చింది.సబ్ ఇన్స్పెక్టర్ అభినందనలుఈ సందర్భంగా కోటగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ అరుణ్ కుమార్కు తన హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇలా పేర్కొన్నారు:"మన స్థానిక పోలీస్ స్టేషన్కు చెందిన ఒక సిబ్బంది రాష్ట్ర స్థాయి బంగారు పతకాన్ని సాధించడం మాకు దక్కిన గౌరవం. అరుణ్ కుమార్ తన పోలీస్ విధులను నిర్వహిస్తూనే, కరాటే క్రీడలో కఠినమైన శిక్షణను ఎంతో చక్కగా సమతుల్యం చేసుకున్నారు. ఆయన పట్టుదల కోటగిరి పోలీస్ స్టేషన్కు ఎనలేని గౌరవాన్ని తెచ్చిపెట్టింది."

# మున్నూరు కాపు ఆత్మగౌరవ మహాధర్నసేనకు సోషల్ మీడియా అధ్యక్షుడిగా నారాయణ

బీర్కూర్/జూలై 12/(జన సంఘర్షణ)



మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా సేన రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బీర్కూర్ బాన్సువాడ మండలాలకు సోషల్ మీడియా ఇన్చార్జిగా కుడాలి నారాయణ పటేల్ నియమిస్తూ మున్నూరు కాపు ఆత్మగౌరవ మహా ధర్నా రాష్ట్ర కమిటీ ఆదేశాలు జారీ చేస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. వీరి పదవి కాలం ఈ నెల 10 నుంచి 2028 వరకు కొనసాగుతుంది. బాన్సువాడ , బీర్కూర్ మండలాల్లో మున్నూరు కాపు సామాజిక వర్గాలను సమన్వయ పరుస్తూ రాజ్యాధికారమే లక్ష్యంగా పనిచేస్తామని, కొడాలి నారాయణ మన దినపత్రిక రాష్ట్ర ప్రతినిధితో వెల్లడించారు. మున్నూరు కాపు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని నారాయణ సూచించారు. రాజకీయంలో వెనుకబడిన మున్నూరు కాపులు రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తూ, తెలంగాణలోనే బలమైన సామాజిక వర్గమైన లకు మున్నూరు కాపులకు అన్ని రాజకీయ పార్టీలు ఇవ్వకుండా ఆరోపించారు. మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగడానికి తన వంతుగా కృషి చేస్తానని వెల్లడించారు.

# జగిత్యాల కేంద్రియ విద్యాలయ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కలిసికట్టుగా జిల్లా అభివృద్ధిలో భాగస్వాముల అవుదాం

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

జగిత్యాల,/జూలై 12/(జనసంఘర్షణ)



జగిత్యాల జిల్లా చల్గల్ గ్రామంలో నూతనంగా మంజూరైన కేంద్రియ విద్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన భూమి పూజలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అర్వింద్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ లు పాల్గొని నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయానికి చల్ గల్ వాలంతరి భూములు కేటాయించడం ఒక సవాలుగా మారిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని ఒప్పించి క్యాబినెట్లో తీర్మానం చేసి ఐదు ఎకరాల భూమిని కేటాయించినట్లు మంత్రి వివరించారు. కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించినందుకు ముఖ్యమంత్రి తో పాటు నీటిపారుదల శాఖ మంత్రి కి మంత్రి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు చేయడం సంతోషమని మంత్రి తెలిపారు. పార్టీలకు అతీతంగా జగిత్యాల అభివృద్ధి లో ప్రతి ఒక్కరు కలిసి రావాలని మంత్రి ఈ సందర్భంగా కోరారు. సంక్షేమ శాఖ మంత్రిగా వసతి గృహాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో కేంద్రీయ విద్యాలయానికి భూమి కేటాయించినందుకు ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. జగిత్యాల కేంద్రీయ విద్యాలయంలో 50 శాతం సీట్లు స్థానికులకు, 50 శాతం సీట్లు త్రివిధ దళాలల్లో పనిచేస్తున్న ఉద్యోగులతో పాటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు కేటాయిస్తామని ఎంపీ తెలిపారు. ఈ విద్యాలయానికి ఐదు ఎకరాల భూమిని కేటాయించినట్లుగానే మరొక ఐదు ఎకరాల భూమిని కూడా అమలు చేయాలని ఆయన కోరారు. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమ కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యాశాఖలో అనేక సంస్కరణలు తీసుకువస్తున్నారని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థుల కొరకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్లిస్కూల్స్ నిర్మాణం చేస్తున్నామని తెలిపారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
సోమవారం
13 జులై 2026

# మిస్సింగ్ టైగర్స్?... హంటింగ్ లేపార్డ్ ?

- ఉమ్మడి జిల్లాలో సంచరించిన రెండు పులుల మాయం.....
- వేటగాళ్ల ఉచ్చులో చిక్కింది పెద్ద పులి? లేక చిరుత?
- ఆరు నెలల క్రితం ధర్పల్లి అటవి ప్రాంతంలో చిరుతను చంపిన వేటగాళ్లు
- కమ్మర్ పల్లి రేంజ్ లో వన్యప్రాణుల వేట పై జోరుగా చర్చ...





నిజామాబాద్,/జూలై 12/(జన సంఘర్షణ)

నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో ఏడాది కాలంగా సంచరిస్తున్న పెద్ద పులుల వ్యవహారం మరోసారి చర్చకు వచ్చింది. ఎందుకంటే మహారాష్ట్రలోని తడోబా, పూర్వ ఆదిలాబాద్ జిల్లాలో కవ్వాల్ ల అభయారణ్యాల నుంచి ఆటవీ ప్రాంతం గుండా నిజామాబాద్ జిల్లాలో ఎస్ 12, జే 1 పెద్ద పులులు ఏడాది కాలంగా గాండ్రింపులు ఉన్న విషయం విధితమే. ఉమ్మడి జిల్లాలో సంచరించిన పెద్దపులులు రెండు ఆడ పులులతో జతకట్టేందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాతో పాటు అటు సిద్దిపేట జిల్లా వరకు అడుగులు వేసి అంతరార్ధ మయ్యాయి. గత ఎడాది మొదట మాచారెడ్డి మండలం స్టేషన్ తాండా శివారు అటవి ప్రాంతంలో పెద్దపులి ని చంపేందుకు విష ప్రయోగం తో యత్నించిన వ్యవహారం కలకలం రేపిన విషయం విధితమే. ఈ వ్యవహారంలో కొందరిపై కేసు నమోదు చేసి జైలుకు పంపిన తర్వాత ఎస్ 12 పెద్దపులి జాడ దొరకలేదు. ఈ సంవత్సరం కొత్తగా జే 1 టైగర్ రాకతో ఆటవి శాఖ దానికి సురక్షిత సాంతం తరలించేందుకు ప్రయతిస్తున రాని అనూరీలభించలేదు.. ఈ సమయంలో నిజామాబాద్ జిల్లాలో రెండు ప్రాంతాల్లో వణ్య ప్రాణుల వేట వ్యవహారం బెబ్బులి వేటగాళ్ల తుపాకి గుళ్ళకు బలైందా అనే చర్చ జరుగుతుంది. అటవి ప్రాంతంలో పులి కోసం అమర్చిన ట్రాప్ కేమోరాలకు మళ్లీ పులి జాడ కనిపించకుండా పోవడం ప్రధాన కారణం... నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్ పల్లి రెంజ్ పరిధిలోని భీంగల్ మండలంలోని ఒకప్పుడు దట్టమైన ఆటవికి కేరాఫ్ గా నిలిచిన దేవక్క పేట లో ఇటీవల వణ్యప్రాణుల వేట విషయంలో పలువురిని నిఘా వర్గాలు అదుపులోకి తీసుకోవడం అందుకు కారణం. కానీ ఇందల్వాయి రేంజ్ పరిధిలో ధర్పల్లి అటవి ప్రాంతంలో చిరుతను కూడా ఆరు నెలల క్రితం వేటగాళ్లు వేటాడటం తో వారు ఇచ్చిన సమాచారంతో మొత్తం 6 గురిని విచారిస్తున్నట్లు సమాచారం. గత రెండు రోజులుగా ఈ వ్యవహారం ఇటు అటవీ శాఖకు నిఘా వర్గాలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ధర్పల్లి అడవి ప్రాంతంలో చిరుతను వేటాడి దాని చర్మం వలిచారని, గోళ్లను సేకరించినట్లు ప్రాథమిక సమాచారం. అక్కడ వేటగాళ్ల ఉనికి ద్వారా కారేపల్లి, దేవక్కపేట్ ప్రాంతాల్లో పులి వేట అంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. ఫారెస్ట్ అధికారులు మాత్రం కమ్మర్ పల్లి రేంజ్ పరిధిలో వన్యప్రాణుల వేట జరిగింది వాస్తవమేనని కానీ అదిపెద్దపులి కాదని చిరుత అని అంటున్నారు. అక్కడ దొరికిన జంతు కళేబరం పోస్టుమార్టం చేసే, ల్యాబ్ కు పంపే ఎర్పాట్లు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. దేవక్కపేట్ అటవి ప్రాంతంలో జరిగిన జంతువుల వేటకు నాటు తుపాకీ వాడినట్లు తేలడం కలవరపాటుకు గురి చేసింది. రెండు మగ పులులు జత కోసం సాగిస్తున్న ప్రయాణం ఉమ్మడి నిజామాబాద్ ను కలవర పెడుతుంది. తెలంగాణలో ప్రధానంగా నిజామాబాద్ జిల్లాలో రెండు దశాబ్దాల క్రితం వరకు ఉన్న పెద్ద పులి జాడ అడవుల నరికివేతతో ఉనికి ప్రశ్నార్ధకం మైన విషయం తెలిసిందే. పెద్దపులుల నుంచి తర్వాత జంతువులకు అలవాలమైన నిజామాబాద్ జిల్లా చిట్టడవులకు ప్రసిద్ధి. పోడు వ్యవసాయం తో అడవుల నరికివేత యదేచ్చగా సాగితే... కబ్జాల పేరిట ఆటవి విస్తీర్ణం కుంచించుకుపోయింది. పెద్దపులి తిరగిన స్థలాలకు మనుషులు వెళ్లలేని దట్టంగా ఉన్న అడవిని కలప కోసం స్మగ్లర్లు నరికివేసిన, వ్యవసాయం కోసం ఆటవి భూములు చెరబట్టడం అడవి సరిహద్దులు మాయమయ్యాయి. ఇప్పుడు అవి రికార్డులకు పరిమితం కావడంతో వన్యప్రాణుల వేట యదేచ్చగా సాగుతుంది. పులులు జీవనం కోసం అభయరణ్యాలకు వలస పోగ మరికొన్ని వేటగాళ్ల ఉచ్చుకు బలయ్యాయి అని టాక్. పులుల తర్వాత పెద్ద జంతువు గా ఉన్నచిరుతలు, మనుబోతులు, దుప్పులు, జింకలు, అడవి పందులు, ఎదులు వేట అటవి ప్రాంతంలో యదేచ్చగా సాగుతుంది. ఉమ్మడి జిల్లాలో అటవీ ప్రాంతాల్లో ఇప్పటికి వేటాడేందుకు ఎయిర్ గన్ తో పాటు నాటు తుపాకులను వాడుతారు. ఇప్పటికే హైదరాబాద్ కు చెందిన కొందరు జిల్లాలలో దట్టమైన అటవీ ప్రాంతంలో వేటకు వచ్చి చిక్కిన సందర్భాలు ఉన్నాయి. శ్రీరాంసాగర్ పరివాహక ప్రాంతాల్లో సుమారు రెండు వేల వరకు ఉన్న బ్లాక్ బక్( చుక్కల జింకలు) ఇటివల కాలంలో వంద రెండు వందల వరకు కుచించుకు పోయాయి. గత నెలలో కామారెడ్డి జిల్లాలో నాలుగు నాటు తుపాకులు పోలీస్ శాఖ స్వాధీనం చేసుకున్నారు. ఒక వ్యక్తి నాటు తుపాకీతో కాల్చుకుని ఎల్లారెడ్డి డివిజన్ లో ఆత్మహత్యకు పాల్పడ్డారు. ప్రతి ఆదివారం కూడా ఆటవి శివారు గ్రామాలలో వణ్య ప్రాణుల మాంసం విక్రయాలు జరుగుతున్న పెద్దగా పట్టించుకున్న దాఖలాలు లేవు. కానీ ఉమ్మడి జిల్లాలో సంచరించిన పెద్దపులులు కనిపించకుండా పోయిన తరుణంలో వన్య ప్రాణుల వేట లో వేటగాళ్ళ తుపాకి గుళ్లకు బలైంది పెద్ద పులి నా లేక చిరుత నా అనే విషయం నిఘా వర్గాలు బహిర్గతం చేయాల్సిన సమయం ... ఆసన్నమైంది

# ప్రేమించి.. పెళ్లికి కట్నం అడ్డం?

- ప్రియుడి ఇంటి ఎదుట యువతి మౌన నిరసన



కొత్తగూడ/, జూలై 12/(జన సంఘర్షణ)

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలం ముస్మి గ్రామంలో ప్రేమ వ్యవహారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రెండేళ్ల పాటు ప్రేమించిన యువకుడు పెళ్లి విషయానికి వచ్చేసరికి కట్నం కారణంగా తనను నిరాకరించాడని ఆరోపిస్తూ అన్నారం పెద్దతండాకు చెందిన భూక్యా అంజలి అనే యువతి ప్రియుడి ఇంటి ఎదుట మౌన నిరసన చేపట్టింది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లో జిమ్నాస్టిక్ ట్రైనర్‌గా పనిచేస్తున్న సమయంలో ముస్మి గ్రామానికి చెందిన, ప్రస్తుతం నేవీలో గార్డుగా విధులు నిర్వహిస్తున్న యువకుడితో బస్సు ప్రయాణంలో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా ప్రేమగా మారి రెండేళ్లుగా ఇద్దరూ సన్నిహితంగా ఉన్నట్లు ఆమె తెలిపింది. అయితే పెళ్లి ప్రస్తావన తీసుకురాగానే యువకుడి వైఖరిలో మార్పు వచ్చిందని, మరో సంబంధం ద్వారా రూ.70 లక్షల కట్నం వస్తోందని చెప్పి తనను వివాహం చేసుకోవడానికి నిరాకరించాడని యువతి ఆరోపించింది.తనకు న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గబోనని స్పష్టం చేసిన అంజలి, ప్రియుడి ఇంటి ఎదుట మౌన పోరాటం కొనసాగిస్తోంది. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలు పూర్తిగా యువతి చేసినవేనని, ఈ ఘటనపై సంబంధిత యువకుడు లేదా అతని కుటుంబ సభ్యుల స్పందన ఇంకా వెలువడలేదని పేర్కొనాలి. అధికారిక విచారణ అనంతరం మాత్రమే వాస్తవాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ప్రేయసికి మరో వ్యక్తితో పెళ్లి..

- ప్రియుడు చేసిన పనికి అంతా షాక్.. సీన్ కట్‌చేస్తే..

సిరిసిల్ల/జూలై 12/(జన సంఘర్షణ)

ప్రేమించిన యువతి పెళ్లిని ఆపేందుకు ఒక యువకుడు చేసిన వింత ప్రయత్నం చివరకు అతన్ని, అతని స్నేహితులను జైలుపాలు చేసింది. తాను ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో పెళ్లి నిశ్చయమైందన్న కోపంతో, ఆ పెళ్లిని ఎలాగైనా చెడగొట్టాలని ఏకంగా పోస్టర్ల రాజకీయం నడిపాడు. అమ్మాయి కాబోయే భర్త ఊర్లో తామిద్దరం ప్రేమించుకుంటున్నామంటూ పోస్టర్లు అంటించి కలకలం రేపాడు. చివరకు రంగంలోకి దిగిన సిద్దిపేట పోలీసులు నిందితుడితో పాటు అతని స్నేహితులను అరెస్ట్ చేశారు. తాను ప్రేమించిన అమ్మాయికి ఇంట్లో వాళ్లే వేరే పెళ్లి చేస్తున్నారని.. తెలిసి ఆ పెళ్లిన ఆపేందుకు యువకుడు పెళ్లి కొడుకు గ్రామంలో ప్రేయసితో ఉన్న ఫోటోలు కలిగిన పోస్టర్‌లు అంటించిన ఘటన సిద్దిపేట జిల్లాలో వెలుగు చూసింది. అయితే ఇది జరిగిన రెండ్రోజుల తర్వాత సీన్ మొత్తం మారిపోయింది. పోస్టర్లు అంటించిన యువకుడితో పాటు అతని స్నేహితులను అరెస్ట్ చేసి పీఎస్‌కు తరలించారు పోలీసులు ప్రేమించిన అమ్మాయి ఎక్కడ దూరమైపోతుందో అని ఆవేశంలో ఓ యువకుడు చేసిన పని.. చివరకు అతనితో పాటు స్నేహితులను కూటా పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కించింది. వివరాల్లోకి వెళ్తే.. సిద్దిపేట జిల్లాలో ఒక వింత ఘటన వెలుగుచూసింది. ప్రేమ పేరిట ఓ యువకుడు చేసిన పిచ్చిపని అతన్ని కటకటాల పాలు చేసింది. దుబ్బాక మండలం పెద్దగుండవెల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ అనే యువకుడు ఒక యువతిని ప్రేమించాడు. అయితే, ఆ యువతి తల్లిదండ్రులు ఆమెకు రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లికి చెందిన ఒక యువకుడితో వివాహం నిశ్చయించారు. నిశ్చితార్థం కూడా ముగిసి, పెళ్లి పనులు శరవేగంగా సాగుతున్నాయి. అయితే తాను ప్రేమించిన యువతి వేరొకరి సొంతం కాబోతుందనే విషయాన్ని వెంకటేష్ తట్టుకోలేకపోయాడు. ఎలాగైనా ఆ పెళ్లిని ఆపాలని ప్లాన్ వేశాడు. తాను, ఆ యువతి ప్రేమించుకుంటున్నట్లు, తమ మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తూ కొన్ని పోస్టర్లను డిజైన్ చేశాడు. ఆ పోస్టర్లను తీసుకుని, యువతికి కాబోయే భర్త స్వగ్రామమైన సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లికి వెళ్లాడు. అర్ధరాత్రి వేళ గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, గోడలపై ఆ పోస్టర్లను అంటించి కలకలం సృష్టించాడు. ఉదయాన్నే లేచి చూసిన వరుడి కుటుంబ సభ్యులు, గ్రామస్థులు ఆ పోస్టర్లను చూసి షాక్‌కు గురయ్యారు. ఈ విషయం కాస్తా వధువు కుటుంబ సభ్యులకు చేరింది..పెళ్లి చెడగొట్టేందుకే




వెంకటేష్ ఈ నీచమైన పనికి ఒడిగట్టాడని గ్రహించిన యువతి కుటుంబ సభ్యులు తక్షణమే సిద్దిపేట త్రీ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదుపై అత్యంత వేగంగా స్పందించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రేమ పేరుతో అవతలి వారి జీవితాలను రోడ్డున పడేసేలా ప్రవర్తించిన వెంకటేష్ ఉదంతం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. క్షణికావేశంలో చేసిన ఈ పని వల్ల అటు యువతి కుటుంబం మానసిక క్షోభకు గురికావడమే కాకుండా, ఇటు యువకుడు, అతనికి సహకరించిన స్నేహితుల జీవితాలు కూడా జైలుపాలయ్యాయి.

## మనుమరాలితో కారు నడిపించిన ఎస్ఐపై కేసు నమోదు

హైదరాబాద్/జూలై 12/(జన సంఘర్షణ)




హైదరాబాద్ మైనర్ మనుమరాలితో కారు నడిపించిన ఘటనలో ఓ ఎస్ఐపై కేసు నమోదైంది. ఈ ఘటనకు సంబంధించి సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో పూజారి తిరుపతి అనే వ్యక్తి తన మైనర్ మనుమరాలికి కారు నడిపేందుకు అనుమతించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పోలీసులు విచారణ చేపట్టారు.దీంతో భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 125తో పాటు మోటార్ వాహనాల చట్టంలోని సెక్షన్లు 184, 180 కింద పూజారి తిరుపతిపై కేసు నమోదు చేశారు. ఆయన ఎస్ఐగా పనిచేస్తున్నట్లు సమాచారం. ఈ ఘటనపై మరింత దర్యాప్తు కొనసాగుతోందని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు.

## జిల్లా ఎస్పీ ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ మైనార్టీ సెక్రెటరీ ఎండి దావూద్

కామారెడ్డి బ్యూరో /జూలై 12/( జన సంఘర్షణ)





బాన్స్వాడలో వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రకు మైనార్టీ సెక్రటరీ ఎండి దావూద్ ఘన స్వాగతం పలికారు. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనడానికి బాన్సువాడ పట్టణానికి విచ్చేసిన సందర్భంగా కామారెడ్డి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజేష్ చంద్ర ని బాన్సువాడ పట్టణంలోని నూతన రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ పార్టీ టౌన్ మైనారిటీ సెక్రెటరీ యండి. దావూద్

## ఉమ్రా యాత్రకు వెళ్తున్న ఇద్దరికి బాన్సువాడలో ఘన సన్మానం

- మక్కా షరీఫ్ లో ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రార్థించాలని కోరిన స్నేహితులు

బాన్సువాడ, /జూలై 12: /(జన సంఘర్షణ)



సౌదీ అరేబియాలోని మక్కా షరీఫ్ కు ఉమ్రా యాత్ర నిమిత్తం బాన్సువాడ నుంచి వెళ్తున్న పోలీస్ కానిస్టేబుల్ వసీ, అమీన్ పటేల్ లను వారి స్నేహితులు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్ర ఉమ్రా యాత్రలో బాన్సువాడ ప్రాంత అభివృద్ధికి, ప్రజలందరి సంక్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు. యాత్ర సుఖంగా సాగాలని శుభాకాంక్షలు తెలిపారు.


## మిర్జాపూర్ హనుమాన్ మందిర్ కమిటీ చైర్మన్గా తడికల్ సాయి గౌడ్

నర్సులాబాద్ /జూలై 12/(జన సంఘర్షణ)



కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండలం మిర్జాపూర్ గ్రామ ప్రజల సమక్షంలో మిర్జాపూర్ హనుమాన్ మందిర్ కమిటీ ఎన్నికలు నిర్వహించారు.నూతన చైర్మన్ గా తడ్కల్ సాయగౌడ్, వైస్ చైర్మన్ గా బుద్దె సతీష్ డైరెక్టర్లుగా, బీమరి గంగాధర్, నీల శ్రీనివాస్, జంగం అంజయ్య, సిద్దన్నోల శేఖర్, గుల రాములు, బొర్ర మహేందర్ శ్రీ సాతెల్లి కిష్టయ్య శ్రీ పురం ప్రవీణ్ శ్రీ నాగారం పోషయ్య , జంగిలి తిరుపతి. సలహాదారులుగా బొర్ర శంకర్, పుట్ట సాయిరాం. బుద్దె సాయి ప్రసాద్. గడ్డి సాయిలు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిర్జాపూర్ గ్రామ సర్పంచ్ బేగరి కృష్ణ, ఉప సర్పంచ్ బుద్దె బాస్కర్, మార్కెట్ కమిటీ మాజి వైస్ చైర్మన్ బుద్దె గంగాధర్, మాజీ ఉప సర్పంచ్ కర్ణశీ శేఖర్ గ్రామస్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# 24న రామాయణ ట్రైలర్ విడుదల




భారతీయ చిత్ర పరిశ్రమ చరిత్రలోనే భారీ స్థాయిలో తెరకెక్కుతున్న చిత్రం 'రామాయణ'. విడుదలకు ముందే ఈ సినిమాపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ ఏడాది అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఇదీ ఒకటి. ఈ మూవీలో రాముడిగా బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, సీతగా సాయి పల్లవి నటిస్తున్నారు. నితీశ్ తివారీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం రెండు భాగాలుగా విడుదల కానుంది. తాజాగా చిత్రబృందం ఈ సినిమా ట్రైలర్ విడుదల తేదీని ప్రకటించింది. జులై 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేయనున్నట్లు ఇన్‌స్టా వేదికగా వెల్లడించింది. కొన్ని వేల సంవత్సరాలుగా ధర్మం, మర్యాద, ధైర్యం, కరుణ అనే ఆదర్శాలతో 'రామాయణం' ఎన్నో తరాలకు స్ఫూర్తినిచ్చింది. మన నాగరికతకు అద్దం పట్టే ఈ గొప్ప ఇతిహాసాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేయబోతున్నాం అని ఇన్‌స్టాలో చిత్రబృందం పోస్ట్ చేసింది. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవితో పాటు పలువురు అగ్ర తారలు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తీస్తున్నట్లు నిర్మాత నమిత్ మల్హోత్రా తెలిపారు.

## ఓ సుకుమారి ట్రైలర్ విడుదల




'మసూద', 'పరేషాన్' చిత్రాలతో వైవిధ్యమైన నటుడిగా గుర్తింపు తెచ్చుకున్న తిరువీర్, టాలెంటెడ్ బ్యూటీ ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటించిన లేటెస్ట్ మూవీ 'ఓ సుకుమారి'. భరత్ దర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫీల్ గుడ్ మ్యూజికల్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఒక అందమైన గ్రామీణ నేపథ్యంలో సాగే స్వచ్ఛమైన ప్రేమకథ, ఆ తర్వాత వారి జీవితాల్లో వచ్చే మలుపుల చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. తిరువీర్ తన మార్క్ సహజ నటనతో ఆకట్టుకోగా, ఐశ్వర్య రాజేష్ మరోసారి నటన ప్రాధాన్యమున్న పాత్రలో మెరిశారు. భరత్ మంచిరాజు అందించిన స్వరాలు, నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయి. సున్నితమైన భావోద్వేగాలు, చక్కటి వినోదంతో కూడిన ఈ చిత్రం జూలై 17న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అఖిల్‌కు హిట్ ఇమ్మని శ్రీవారిని కోరుకున్నా

### లెనిన్ సక్సెస్ మీట్‌లో నాగార్జున




తిరుమల శ్రీవారి దర్శనానికి ఎప్పుడెళ్లినా తాను ఏం కోరుకోనని.. కానీ, ఇటీవల వెళ్లినప్పుడు మాత్రం అఖిల్‌కు మంచి హిట్ ఇవ్వమని కోరుకున్నట్లు నాగార్జున తెలిపారు. అఖిల్ హీరోగా మురళీ కిషోర్ అబ్బూరి తెరకెక్కించిన 'లెనిన్' తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో చిత్రబృందం నిర్వహించిన సక్సెస్ మీట్‌లో నాగార్జున మాట్లాడుతూ.. అఖిల్‌కు విజయాన్ని ఇవ్వాలనే ఏకైక లక్ష్యంతో టీమ్ అంతా కలిసి కట్టుగా వర్క్ చేసిందన్నారు. సినిమాకు అడగ్గానే వాయిస్ ఓవర్ ఇచ్చిన మా పెద్దబ్బాయ్ తారక్‌కు ధన్యవాదాలు. సరిగ్గా ఏడాది క్రితం 'తండేల్' సక్సెస్‌మీట్‌కు వచ్చాను. ఇప్పుడు 'లెనిన్' ఈవెంట్.. నాగచైతన్య, అఖిల్ ఇద్దరూ నాకు రెండు కళ్లు. 'లెనిన్' దర్శకుడు మురళీ కిషోర్, ఎడిటర్ నవీన్ ఇద్దరూ పనిరాక్షసులు. భాగ్యశ్రీ సినిమాకు ప్రత్యేక ఆకర్షణ. ఈ చిత్రాన్ని అంగీకరించినందుకు ఆ అమ్మాయికి థాంక్స్ చెప్పాలి. సినిమా విడుదలకు ముందు రోజు రాత్రి భాగ్యశ్రీ ఫోన్ చేసి టెన్షన్ పడింది. తాను ఎంతో కష్టపడుతున్నాననీ కానీ, సరైన గుర్తింపు రావట్లేదని బాధపడింది. 'కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా వస్తుందని చెప్పా. అదే నిజమైంది. ఈ సినిమా విజయంలో నాగవంశీ ముఖ్యపాత్ర పోషించారని టీమ్‌కు థాంక్స్ చెప్పారు. ఇక అఖిల్ గురించి మాట్లాడుతూ.. ఏది అనుకున్నా దాన్ని కచ్చితంగా సాధించాలనే తపన చిన్నప్పటి నుంచి ఉంది. ఎంతో ఎనర్జిటిక్‌గా ఉంటాడు. ఇప్పటి వరకూ ప్రతి సినిమాకు వందశాతం న్యాయం చేశాడు. కానీ, హిట్ కొట్టలేకపోయాడు. 'లెనిన్'తో సరైన హిట్ పడింది. ఈ సినిమాకు ముందు ఒక ప్రమాదంలో అఖిల్ చేతికి దెబ్బతగిలింది. చాలా రోజులు చేయి పనిచేయలేదు. మళ్లీ మాములుగా వస్తుందా లేదా అని అందరం టెన్షన్ పడ్డాం. ఆ సమయంలో అఖిల్‌లో చాలా మార్పు వచ్చింది. దేని గురించైనా నిదానంగా ఆలోచించడం నేర్చుకున్నాడు. అదే సమయంలో పెళ్లి అయింది. వాడికంటూ ఓ తోడు వచ్చింది. గుడ్ టైం ప్రారంభమైందనిపించిందని చెప్పారు. అక్కినేని అభిమానులకు నాగార్జున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మరో ప్రేమ కథాచిత్రం హృదయ మురళి




తమిళ హీరో అథర్వ 'హృదయం మురళి' అనే అనువాద చిత్రంతో బాక్సాఫీస్ బరిలో నిలిచారు. మనసులోని ప్రేమను బయటకు చెప్పలేని హృదయ (అథర్వ) అనే కుర్రాడి కథ ఇది. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన అతణ్ని మామయ్య (నట్టి సుబ్రహ్మణ్యం) అన్నీ తానై పెంచి పెద్ద చేస్తాడు. చిన్నప్పుడు స్కూల్లో తన ఇంగ్లీష్ టీచర్ గీత (జోనితా గాంధీ)పై పుట్టిన అమాయకపు క్రష్ నుంచి.. ట్యూషన్‌లో సమంత (ప్రీతి ముకుందన్).. కాలేజీ రోజుల్లో అముద (కయాదు).. ఇలా హృదయ జీవితంలో వివిధ దశల్లో పలు ప్రేమకథలుంటాయి. ప్రతి ఒక్కర్నీ గాఢంగా ప్రేమించినా.. మనసులోని ప్రేమను వ్యక్తపరచలేకపోతాడు. అయితే అదితి (మాళవిక మోహనన్)తో పెళ్లి పీటలెక్కడానికి పదిరోజుల సమయం ఉందనగా.. తన మనసులో దాగి ఉండిపోయిన ప్రేమని వ్యక్తపరిచేందుకు ఫ్రెండ్స్‌తో కలిసి న్యూయార్క్‌కి బయలుదేరుతాడు హృదయ. మరి ఆ తర్వాత ఏమైంది? సరిగ్గా పెళ్లికి ముందు తన గత ప్రేమ జ్ఞాపకాల్ని

వెతుక్కుంటూ హృదయ ఎవరి దగ్గరకి వెళ్లాడు? ఈ ప్రయాణంలో తాను కోరుకున్నట్లుగా నిజమైన ప్రేమని దక్కించుకున్నాడా? సమంత, అముద, అదితిల్లో ఎవరితో కలిసి పెళ్లి పీటలెక్కాడు? అన్నది మిగిలిన కథ. వన్ సైడ్ లవ్‌స్టోరీస్ వెండితెరకు కొత్తేమీ కాదు. అయితే వీటిలో మనసులోని ప్రేమను బయట పెట్టలేక ఒంటరి ప్రేమికులుగా మిగిలిన ప్రేమకథలెప్పుడూ ప్రత్యేకమే. ఈ 'హృదయం మురళి' కూడా ఆ కోవకు చెందిన చిత్రమే. అయితే దీన్ని 90ల నాటి నోస్టాల్జియా మూమెంట్స్‌తో ముడిపెట్టి.. పాత జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ.. ఈతరం ప్రేక్షకులకూ కనెక్ట్ అయ్యేలా వినోదాత్మకంగా తీర్చిదిద్దిన తీరు ఆద్యంతం అలరిస్తుంది. మనసులోని ప్రేమను బయటకు చెప్పలేని ప్రేమికుడిగా హృదయ పాత్రలో అథర్వ ఒదిగిపోయాడు. ఆద్యంతం చక్కని నటనతో కట్టిపడేశాడు. ప్రీతి ముకుందన్ తెరపై అందంగా కనిపిస్తూనే.. చక్కటి అభినయాన్ని చూపించే అవకాశం దొరికింది. ఆమె పాత్రకి ఇచ్చిన ట్విస్ట్ ఆకట్టుకుంటుంది. అముదగా కయాదు కనిపించినంత సేపూ అలరిస్తుంది. తమన్, నిహారిక, ద్రవిడ్ తదితరుల పాత్రలు కథని ముందుకు తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషించాయి. నేపథ్య సంగీతం సినిమాకి తగ్గట్లుగా కుదిరింది. విజువల్స్, నిర్మాణ విలువలు బాగున్నాయి.

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony, Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi.
RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co